నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
సోమవారం మార్చి 17, 2025



హైద్రాబాద్‌కు పోటీగా
రూ.6,500కోట్లతో వరంగల్ నగరాభివృద్ధి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

హైద్రాబాద్‌కు పోటీగా వరంగల్ నగరాన్ని రూ.6,500 కోట్లతో అభివృద్ధి చేయనున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ శివునిపల్లిలో జరిగిన 'ప్రజా పాలన -ప్రగతిబాట' బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వరంగల్‌కు ప్రత్యేక చరిత్ర వుందన్నారు. రాణి రుద్రమదేవి, సమ్మక్క, సారలమ్మ, దొడ్డి కొము రయ్య, సర్వాయి పాపన్న, పాల్కురికి సోమనాథుడు, దాశరథి, కాళోజీ, ప్రొఫెసర్ జయశంకర్ వంటి ఎంతో మంది మహానుభావులు పుట్టిన నేత వరంగల్ అని, తెలం గాణలో ఏ సమస్య వచ్చిన వరంగల్ ప్రజలు అండగా నిలిచారని, అందుకే వరంగల్ అంటే నాకు ప్రత్యేకమైన అభిమాన మన్నారు. వరంగల్‌కు మామునూరు ఏయిర్‌పోర్ట్ వచ్చినా, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ వచ్చినా, ఔటర్ రింగ్ రోడ్డు వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వంతోనేనన్నారు.

'కడియం'ను నేనే కాంగ్రెస్‌లోకి ఆహ్వానించా..

నిజాయితీపరుడు, అనుభవజ్ఞుడు కడియం శ్రీహరిని నేనే స్వయంగా కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించానని సీఎం తెలిపారు. మీ అనుభవం మాకవసరమని చెప్పానన్నారు.

చెల్లె కావ్యను ఎంపీగా గెలిపించండి ఏయిర్‌పోర్ట్ తెస్తామని చెప్పామని, మీరు కావ్యను ఎంపీగా గెలిపించారు.. మేం మామునూరు ఏయిర్ పోర్ట్‌ను తెచ్చి సగౌర వంగా ఇక్కడ మీముందు నిలబ డ్డామన్నారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు విషయంలో ఎంపీ కడియం కావ్య బాధ్యత తీసుకుంటదని, వెన్నంటి వుండి నేను, శ్రీహరి పని చేస్తామన్నారు. నియోజ కవర్గంలో అభివృద్ధి జరగాలంటే మీరంతా కడియం శ్రీహరికి అండగా వుండాలని కోరారు. ఈ సభలో సీఎం సలహదారులు వేం నరేందర్‌రెడ్డి, ఎంపీలు డాక్టర్ కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, విప్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్‌రెడ్డి, నాయిని రాజేందర్‌రెడ్డి, కెఆర్ నాగరాజు, యశస్వినీరెడ్డి, గండ్ర సత్యనారాయణరావు, మురళీ నాయక్, కార్పొరేషన్ ఛైర్మన్లు జంగా రాఘవరెడ్డి, మహ్మద్ రియాజ్, డిసిసిబి ఛైర్మెన్ మార్నేని రవీందర్ రావు, కుడా ఛైర్మెన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, ఖుస్రూ పాషా, ఝాన్సీ రెడ్డి, వరంగల్ డిసిసి అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

కోట్లు అప్పులు తెచ్చి..
అందిన కాడికి కొల్లగొట్టారు





ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది
బీఆర్ఎస్‌పై విరుచుకబడ్డ మంత్రులు

నవతెలంగాణ-జనగామ

గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కోట్ల రూపాయలు అప్పులు తెచ్చి అందిన కాడికి కొల్లగొట్టి దోచుకున్నారని బీఆర్ఎస్ నాయకులపై ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, రాష్ట్ర రెవెన్యూశాఖ హౌసింగ్ ఐఎన్పిఆర్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, మంత్రులు సీతక్క, కొండ సురేఖ విరుచుకుపడ్డారు. ఆదివారం జనగామ జిల్లా స్టేషన్‌గన్‌పూర్ నియోజకవర్గంలో రూ.800 కోట్లతో పలు అభివద్ధి కార్యక్రమాలు, శంకుస్థాపనలకు సీఎం రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎంతో కలిసి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడారు. విభజన నాటికి ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అప్పుల రాష్ట్రంగా మార్చారని విమర్శించారు. రాష్ట్రంలో 8లక్షల 19 వేల కోట్ల రూపాయలు ఎక్కడ దొరికితే అక్కడ తెచ్చి అప్పులు చేశారన్నారు. వాటిలో కెసిఆర్ కుటుంబం అందిన కాడికి కొల్లగొట్టి లక్షల కోట్లు వారి ఖాతాలో జమ చేసుకొని దోచుకున్నారన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన అప్పులకు ప్రతి నెల రూ. 6500 కోట్లు మిత్తి అసలు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఈ డబ్బులే మిగులుతే పేద ప్రజలకు లక్షల్లో ఇల్లు నిర్మించి ఇచ్చేవారమని తెలిపారు. మేధావి అని చెప్పుకునే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతిపక్ష హెూదాను నిలుపుకోవడానికి కూడా అసెంబ్లీకి రాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీకి రాకుండా కౌరవ సైన్యాన్ని పంపుతున్నారని విమర్శించారు. బావ బామ్మర్దిలకు ప్రజా సంక్షేమంపై సోయే లేదన్నారు. దళిత స్పీకర్ అని కూడా చూడకుండా డబ్బు అహంకారంతో అసభ్యంగా మాట్లాడడం వారి అజ్ఞానానికి నిదర్శన మన్నారు. బీఆర్ఎస్‌కు రెండుసార్లు ప్రజలు బుద్ధి చెప్పిన తీరు మార్చుకోవడం లేదన్నారు. అసెంబ్లీ సమయంలో ఒకసారి పార్లమెంటు ఎన్నికల్లో మరోసారి ప్రజలు వారికి బుద్ధి చెప్పారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల అభివ ద్ధి కోసం తపన పడుతుందన్నారు. వరంగల్ జిల్లాలో ఏర్పాటు విషయంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం జీఎంఆర్ వద్ద క్లియరెన్స్ తెలివాలని ఇంగిత జ్ఞానం లేకుండా పోయిందన్నారు. పంటలు ఎండి పోవడానికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. వారి పాలనలో గోదావరి ప్రాజెక్టుల నిర్మాణము వైఫల్యం అని అన్నారు. కష్ణ పరివాహక నీటిని బిజెపితో ఒప్పందం చేసుకొని ఆంధ్రాకు నీళ్ల వదిలింది ఎవరని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని కాంగ్రెస్ ఇందిరమ్మ పాలనలో ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు.

కాంగ్రెస్ అంటేనే సంక్షేమం, అభివృద్ధి : మంత్రి సీతక్క

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంచలనం, సంక్షేమం, అభివ ద్ధి అని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్మెంట్, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూర్య సీతక్క అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ప్రజల కష్టాల్లో భాగస్వామ్యం అవుతుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కు అండదండగా నిలిచారన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రంగుల ప్రపంచాన్ని చూయించి నిరుద్యోగుతను పెంచి పోషించారన్నారు. రాష్ట్రంలో గత ప్రభుత్వం చేసిన అప్పులు కడుతూ ప్రజల అభివద్ధి సంక్షేమ పనులు నిర్వహిస్తుంటే కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని అన్నారు. బీజేపీ ఓట్ల కోసం కులమతాలను రెచ్చగొట్టే పనిలో అన్నారు. కాంగ్రెస్‌కు త్యాగాల చరిత్ర ఉందన్నారు.

విద్య, వైద్య రంగాల్లో ప్రగతి : మంత్రి కొండా సురేఖ

గత పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో అభివద్ధి, సంక్షేమం రాష్ట్రంలో కుంటుపడిందని రాష్ట్ర అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ పది నెలల్లోనే తిరిగి అభివద్ధి, సంక్షేమం విద్య వైద్య రంగాల్లో ప్రగతి మొదలైంది అన్నారు. వరంగల్ జిల్లాలో ఇప్పటికే టెక్స్టైల్ పార్కు ప్రారంభమైందని, ఎయిర్పోర్టు రానుందని తెలిపారు. చారిత్రక నేపథ్యం గల ఉమ్మడి వరంగల్ జిల్లాను పర్యాటక ప్రాంతంగా అభివ ద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కడియం కావ్యతో పాటు ఎంపీ, ఎమ్మెల్యేలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కే నాగరాజు, ఏం నరేందర్, బలరాం నాయక్, కార్పొరేషన్ మార్కెట్ కమిటీల ఛైర్మన్లు, ఛైర్‌పర్సన్లు పాల్గొన్నారు.

పోలీసులతో కాంగ్రెస్ రౌడీ రాజకీయం

లాఠీచార్జి ఘటనపై పోలీసు ఉన్నతాధికారుల విచారణ చేపట్టాలి
ఎమ్మెల్యే, పోలీసులు భక్తులకు క్షమాపణ చెప్పాలి
-విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

గిర్నిబావిలో లాఠీచార్జ్ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం గిర్నిబావిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పెద్ది మట్లాడుతూ పోలీసులను అడ్డంపెట్టుకొని కాంగ్రెస్ రౌడీరాజకీయాలకు తెరలేపిందన్నారు. కొమ్మాల లక్ష్మీనర్సింహస్వామి జాతరలో సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. జాతరలో సామాన్య భక్తులు జాతరకు వెళ్లకుండా ఆటంకాలు కలిగిస్తూ ప్రభబండ్లతో రాజకీయ బల ప్రదర్శనగా చేస్తూ అడ్డుకొన్నారని విమర్శించారు. రోడ్డుపై కాంగ్రెస్ బండ్లు మధ్యాహ్నం రెండు గంటలకు కూడా జాతర వద్దకు పంపించకుండా రోడ్డుపై ట్రాఫిక్ అంతరాజయానికి కారణమైనారని తెలిపారు. పోలీసులు కేటాయించిన సమయంలోనూ బీఆర్ఎస్ ప్రభబండ్లు వెళ్లకుండా అడ్డుకోవడాన్ని ప్రశ్నించిన కార్యకర్తలపై నిర్ధాక్ష్యణంగా లాఠీచార్జ్ చేసి శాంతి భద్రలకు విఘాతం కలిగించారన్నారు.ఉదయం 9గంటల నుంచి రాత్రి 10గంటల వరకు జాతరలో ఏసీపీ స్థాయి అధికారులు ఏకే47 చేతిలో పట్టుకొని ప్రజలను బెదిరించడం సిగ్గుమాలినతనమని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ మీ చేతిలో లేదనే విషయం మీకు ముందే తెలుసా అన్ని ప్రశ్నించారు.వెంటనే జాతర భక్తులకు ఆటంకం కలిగించిన సంఘటనపై ఎమ్మెల్యే, పోలీసు అధికారులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ దాడులకు ప్రతికారం తీర్చుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సుకునే రాజేశ్వరావు, శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం మొగిళి తదితర నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో బీఆర్ఎస్ యువ నాయకుడు మృతి

దుగ్గొండి మండలం కేశవాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు బొంతల సాయికుమార్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తదితర నాయకులు మృతదేహనికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. సాయికుమార్ కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా నిచ్చారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండలాధ్యక్షులు సుకునే రాజేశ్వరావు, బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్ బాధ్యులు శానబోయిన రాజుకుమార్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వెన్నెలకు చికిత్స చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలి

- బాధితురాలి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలి
- ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల

నవతెలంగాణ కాశీబుగ్గ

వరంగల్ నగరంలోని సికేఎం ప్రసూతి హాస్పిటల్‌లో ఈర్ల వెన్నెలకు వైద్యం చేసిన సంబంధిత డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) వరంగల్ జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల డిమాండ్ చేశారు. ఆదివారం హనుమకొండలోని ఓ ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న



ఈర్ల వెన్నెలను నలిగంటి రత్నమాల పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రత్నమాల మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన ఈర్ల వెన్నెల ఈనెల 11న కాన్పు కోసం నగరంలోని సికేఎం ప్రసూతి ఆసుపత్రిలో చేరగా మగ బిడ్డకు జన్మనిచ్చిందన్నారు. ఈ క్రమంలో వైద్యులు చిన్న ఆపరేషన్ చేసి కుట్లు వేసే సమయంలో శరీరం లోపల ప్యాడ్ ఉంచి ఇంటికి పంపించారని అన్నారు. ఈ క్రమంలో వెన్నెలకు తీవ్రంగా బ్లీడింగ్ కావడంతో పాటు యూరిన్, మోషన్ పూర్తిగా ఆగిపోయింది. దీంతో వెన్నెల తీవ్ర ఇబ్బంది పడి ప్రాణాపాయస్థితికి వెళ్లిందన్నారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెను హనుమకొండలోని శ్రీ లలిత హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స చేయిస్తున్నారని తెలిపారు. అక్కడి వైద్యలతో మాట్లాడగా వెన్నెలకు 6శాతం ఉండాల్సిన ఇన్ఫెక్షన్ 66శాతం ఇన్ఫెక్షన్ పెరిగిందని తెలిపినట్లు ఆమె అన్నారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన ఈర్ల వెన్నెలకు నిర్లక్ష్యంగా శాస్త్ర చికిత్స చేసిన వైద్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్పందించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌లో మెరుగైన ర్యాంకు సాధనకు కృషి చేయాలి

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

స్వచ్ఛ సర్వేక్షన్-2024లో మెరుగైన ర్యాంకు సాధనకు కృషి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.ఆదివారం నగరంలోని బల్దియా ప్రధాన కార్యాలయంలో గల షీ టాయిలెట్‌తో పాటు హన్మకొండలోని డిఈఓ కార్యాలయం వద్ద గల పబ్లిక్ టాయిలెట్ అదాలత్ వద్ద గల పబ్లిక్ టాయిలెట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్వహణ తీరును ఎంహెచ్ఓను అడిగి తెలుసుకొని సమర్థవంతంగా నిర్వహించేందుకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్-2024లో నగరానికి మరోమారు ఓడిఎఫ్ సర్టిఫికెట్ సాధించేలా ప్రజా మరుగుదొడ్ల నిర్వహణ ఉండాలని, నగర వ్యాప్తంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్‌లలో ఏమైనా మరమత్తులు అవసరం ఐతే వెంటనే చేపట్టి వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. అదాలత్ వద్ద గల ప్రజా మరుగుదొడ్డి నీరు లేక పని చేయడం లేదని తెలుపగా బోర్ వేయించి నీటి సరఫరా కల్పించి పని చేసేలా చూడాలని గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ అనే నామ ఫలకం (నేమ్ ప్లేట్)తో పాటు స్వచ్ఛ సర్వేక్షన్ సంబంధిత అంశాలు స్పష్టంగా కనిపించేలా



పెయింట్ వేయించాలన్నారు. పబ్లిక్ టాయిలెట్ల పైన ఉన్న అడ్వేర్టైజ్మెంట్ బోర్డ్‌లపై ప్రాపర్టీ టాక్స్, ఎల్ఆర్ఎస్, స్వచ్ఛ సర్వేక్షన్‌ను సంబంధించిన సమాచారం ప్రజలకు తెలిసేలా ప్రదర్శించాలని మేయర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంహెచ్ఓ డా.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని పెంపొందించుకోవాలి

-ఆలయంలో ప్రత్యేక పూజలు
వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ - పర్వతగిరి

ప్రతీ ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని గోపనపల్లి గ్రామంలోనిదూడల మల్లికార్జునస్వామి వారి ఆలయ శిలా మూర్తుల ధ్వజస్తంభ మహాప్రతిష్ఠ శంకుస్థాపన కార్యక్రమంలో ఆదివారం ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఆల యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధానార్చకులు ఎమ్మెల్యే నాగరాజును పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనం తరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే నాగరాజుకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ చైర్మన్, గ్రామ పెద్దలు, నాయకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్,ఆలయ చైర్మన్ బెల్లం రాధిక రాజు,కమిటీ



డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు మా జీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు

మండలంలోని గోపనపల్లి దూడల మల్లి ఖార్జునస్వామి దేవాలయంలో శిలామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు ఆదివారం రెండో కొనసా గుతున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ధ్వజ స్తంభ మహా ప్రతిష్ఠ శంకుస్థాపన కార్యక్రమాలు ఆలయ అర్చకులు వేదపండితుల మధ్య వేద మం త్రాలతో ఘనంగా నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ద్వార తోరణ ధ్వజ స్తంభ ఆరాధన, క్షీరాధివాసం, జలాధి వాసం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం వచ్చిన భక్తు లకు స్వామి వారి మహా ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు కమిటీ డైరెక్టర్లు, స్థానిక నాయకులు, ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మహాప్రసాద వితరణకు బియ్యం అందజేత

ఆలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల కార్య క్రమాలకు హాజరయ్యే భక్తులకు మహా ప్రసాదాన్ని అందించేందుకు మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన మేకిరి శివాజీ 25కేజీల బియ్యం, మండలంలోని గోపనపల్లికి చెందిన నాంపల్లి రాములు 50కేజీల బియ్యం, అదే గ్రామానికి చెందిన నాంపల్లి మధుకర్ 50కేజీల బియ్యాన్ని అందజేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం రాధిక రాజు తెలిపారు.



చిరు వ్యాపారులకు రుణ సదుపాయం కల్పించాలి

- చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-కాశిబుగ్గ

బ్యాంకులు చిరు వ్యాపారులకు, నిరుద్యోగ యువతకు రుణసదుపాయం కల్పించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని వరంగల్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బొమ్మినేని రవీందర్‌రెడ్డి కోరారు. ఆదివారం గాయత్రి కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ 62వ శాఖను గ్రేటర్ వరంగల్ పరిధిలోని భీమారంలో ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ బ్యాంకులు అభివృద్ధి చెందిన వ్యాపారులు, పారిశ్రామికవేత్తలతో పాటు చిరు వ్యాపారులు, నిరుద్యోగ యువత, మహిళా సంఘాల సభ్యులకు రుణసదుపాయం కల్పించి ప్రోత్సహించడం వల్ల యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎస్వీఎస్ విద్యా సంస్థల చైర్మన్ ఎర్రబెల్లి తిరుమలరావు, స్థానిక కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు మాదూరి వేదప్రకాష్, అల్లె సంపత్, కైలాస హరినాథ్,వెల్ది చక్రధర్, చింతలపల్లి వీరారావు, కట్కూరి నాగభూషణం, కూకట్ల సత్యనారాయణ, వేణుగోపాల్, రమేష్ బాబు బ్యాంకు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏరియా ఆసుపత్రిలో తాగునీటి కరువు



దప్పిక తీర్చుకునేందుకు అల్లాడుతున్న రోగులు, వారి బంధువులు
పట్టించుకోని వైద్యాధికారులు

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో తాగునీటికి శాశ్వత పరిష్క పరిష్కారం లేకపోవడంతో రోగులు దప్పిక తీర్చుకోలేక అల్లాడిపోతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చి పోతున్న రోగులతో పాటు ఇక్కడే అడ్మిట్ అయిన రోగులు వారి బంధువులు సైతం తాగునీరు లేక ఆసుపత్రి బయట రూ.5 నుంచి రూ.10వెచ్చించి తాగునీటిని కొనుగోలు చేసి ఆసుపత్రికి రావాల్సి వస్తుందని రోగులు, వారి బంధువులు ఆరోపిస్తున్నారు. ఎండలు ముదిరి ఉష్ణోగ్రతలు ఎక్కువ కావడంతో తాగునీటి కోసం ఆస్పత్రికి వచ్చే రోగులు, చిన్నపిల్లలు, బంధువులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆస్పత్రి ముందు పాత నీటి ఫ్రిడ్జ్ ఉన్నప్పటికీ దాన్ని చూసే వారే కరువయ్యారు. ఆదివారం ఆసుపత్రిలో వైద్యులు ఎవరూ అందుబాటులో ఉండటం లేదని, వారి ఇబ్బందిని ఎవరికి చెప్పుకుందామన్న దిక్కు లేకుండా పోయిందని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు వాపోయారు.



ప్రభుత్వ ఆస్పత్రిలో విధులు నిర్వహించే వైద్యాధికారి పట్ట ణంలో ఓ ప్రయివేట్ ఆస్పత్రిని ఏర్పాటు చేసుకుని సమ యమంతా సొంత ఆస్పత్రికే కేటాయిస్తూ ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులను పట్టించు కోవడం లేదనే ఆరో పణలు స్థానికుల నుంచి వెల్లు వెత్తు తున్నాయి. ఆదివారం అందు బాటులో లేకపోయినా ఆసు పత్రిలోనే ఉన్నట్లు కనిపించి వెళ్లారని విమర్శి స్తున్నారు. రోగులు తాగునీరు లేదని ఎవరికి చెప్పు కోవాలని ఆరు బయట ఆందో ళన వ్యక్తం చేయగా చుట్టపు చూపుల కనిపించి వెళ్లారని, ఇప్ప టికైనా ఆసుపత్రిలో నిత్యం వైద్యులు అందు బాటులో ఉండాలని, తాగునీటి కొరత తీర్చాలని జిల్లా ఉన్నత అధికారులు స్పందించి రోగులకు సౌకర్యాలు కల్పించాలని కోరు తున్నారు. ప్రతి ఆదివారం డ్యూటీ డాక్టర్ ఎవరూ లేక పోవడంతో పేషెంట్లు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. రోగులు కనీసం అన్నం తినేందుకు కూడా నీళ్ల లేకపోవడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఈ ఆస్పత్రిపై జిల్లా కలెక్టర్ రోగుల బాధలపై తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

వేటగాళ్ల ఉచ్చుకు.. బలవుతున్న మూగజీవులు

-అభయారణ్యంలో అంతరించిపోతున్న అటవీ జంతువులు
- నిర్లక్ష్యపు నీడలో ఫారెస్ట్ అధికారులు

నవతెలంగాణ-ఖానాపురం

పాకాల సరస్సు సుందరీకరణ ప్రకృతితో అభయారణ్యంగా పేరుగాంచింది. రానురాను అభయారణ్యం కాస్త ఎడారిగా మారే పరిస్థితి కళ్లముందే కొట్టొచ్చినట్టు కనబడుతుంది.. ఇదిలా ఉండగా.. అభయారణ్యంలో జీవించే మూగజీవులను వేటగాళ్లు వేటాడి చంపుతూ.. వాటి జాతిని అంతరించిపోవడానికి మూల కారణంగా మారుతున్నారు. గత కొన్నేండ్లుగా మూగజీవాలపై వేటగాళ్ల వేట కొనసాగిస్తున్న సంబంధిత అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యపు నీడలో ఉంటున్నారని ప్రజల నుంచి ఆరోపణలు బాహాటంగా వెల్లువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా ఆదివారం నర్సంపేట నుండి కొత్తగూడకు వెళ్లే ఆర్టీసీ బస్సును చిలకమ్మనగర్ నుండి నర్సంపేటకు వస్తున్న ప్యాసింజర్ ఆటో ఢీ కొట్టింది. అందులో భాగంగా ఒకరికి గాయాలు కాగా మరో ముగ్గురు సురక్షితంగా ఉన్నట్టు సమాచారం. సంఘటన జరిగిన వెంటనే బస్సులో నుండి కండక్టర్ డ్రైవర్ దిగి ఆటోలో పరిశీలించగా.. ఆటోలో కొండగొర్రె, అడవి పంది మాంసాన్ని తరలిస్తున్నట్లు గమనించి అవాక్కయ్యారు. అంతలోనే ఆటోలో ఉన్న మిగతా ముగ్గురు కొండగొర్రెను అక్కడే వదిలేసి భయంతో పరారయ్యారు. కాగా వెలుగులోకి వచ్చిన ఈ ఘటన చూసిన పలువురు అటవీ శాఖ అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటెత్తు నిదర్శనంగా మారిందని విస్మయం వ్యక్తం చేశారు. ఈ విషయమైన ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి కిరణ్‌ను 'నవతెలంగాణ' వివ రణ కోరగా బస్సు ఆటో ఢీకొన్న సంఘటనలో నలుగురు వేట గాళ్లలో ఒకరి కాలుకు గాయం కావడంతో ఎంజీఎంకు తరలించగా ఆసు పత్రిలో చికిత్స పొందుతు న్నారని, మరొకరు సుధీర్‌గా గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నమని తెలిపారు. మరో ఇద్దరు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని, వారిని త్వరలో అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేస్తామని వెల్లడించారు.





గ్రామాల అభివృద్దే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
-పలు గ్రామాల్లో అభివద్ధి పనులకు శంకుస్థాపన
-సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-శాయంపేట

గ్రామాల అభివృద్ధే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం మండలంలోని మాందారిపేట, కొత్తగట్టుసింగారం, పెద్దకోడెపాక, జోగంపల్లి మైలారం, శాయంపేట, పత్తిపాక, నేరేడుపల్లి క్యాబ్రపల్లి వసంతాపూర్, గంగిరేణిగూడెం, కొప్పుల గ్రామాల్లో రూ. 774కోట్ల నిధులు గల సిసి రోడ్లను, బిటి రోడ్డు పనులను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్బంగ ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలోనే మారుమూల గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయని, ప్రజల ప్రతి అవసరాన్ని తీర్చడమే ధ్యేయంగా ముందుకెళుతున్నామన్నారు. సీఎం రేవంత రెడ్డి ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమ వరాలు పేద ప్రజలకు అందేలా చేస్తామన్నారు. అనంతరం మండలంలో వివిధ గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.5.96 లక్షల విలువ చెక్కులను ఆయన అందజేశారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పిట్టల రఘుపతి, పళ్ల సంతోష్ చిలుకల తిరుపతి, సతీష్, రవి, దైనంపల్లి ప్రకాష్‌తో పాటు మరో 20మంది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పణిచంద్ర, ఏవో గంగాజమున, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యర్తలు పాల్గొన్నారు.

22గ్రామాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని జోగంపల్లి శివారులోని మిషన్ భగీరథ 8యంఎల్డీ-డబ్ల్యూటిపి లో మెయిన్ పైపులైన్ మరమ్మత్తుల కారణంగా జోగంపల్లి, పెద్ద కోడెపాక, గోవిందాపూర్, కొప్పుల గ్రామాలు మినహా 22గ్రామాల్లో నీటి సరఫరా నిలిపి వేయనున్నట్లు మిషన్ భగీరథ డిఈ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం సాయంత్రం నుంచి యథా విధిగా నీటి సరఫరా జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టు కొని నీటి పైపులు డయాను పెంచుతున్నట్లు తెలిపారు.

దామెర ఎంపీపీఎస్ పాఠశాల వార్షికోత్సవం

నవతెలంగాణ దామెర



దామెర మండల కేంద్రంలోని ఎంపీపీ ఎస్ పాఠశాల వార్షికోత్సవాన్ని ప్రధానోపాధ్యాయురాలు బి సబితాదేవి అధ్యక్షతన ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దామెర ఎంఈఓ లకావత్ రాజేష్‌కుమార్ హాజరై మాట్లాడుతూ పీఎంశ్రీ పథకానికి పాఠశాల ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని,పీఎంశ్రీ అంటే ప్రైమ్ మినిస్టర్ స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులతో పాఠశాలకు కావాల్సిన మౌలిక వసతులు అందుతాయని తెలిపారు. ఎల్ఈడి లైట్స్, కిచెన్ గార్డెన్, ఆహ్లాదకరమైన తరగతి గదులు, డిజిటల్ విద్యాబోధన, విద్యార్థులకు బ్యాడ్జెస్, విజ్ఞాన విహారయాత్రలు ఇలా ఐదేండ్ల వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో పూర్తిగా పాఠశాలకు కావాల్సిన సౌకర్యాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సహనలత, మాధవి, కవిత,సుదర్శన్, వీరయ్య, మంజుల, విజయలక్ష్మి, నజియా, చందన, విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దొరల అహంకార పోకడలకు నిదర్శనం జగదీశ్‌రెడ్డి వ్యాక్యాలు

పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అసెంబ్లీలో స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి వ్యాఖ్యలు దొరల అహంకార పోకడలకు నిదర్శనమని, దళిత ప్రజా ప్రతినిధుల పట్ల చులకన భావంతో మాట్లాడిన జగదీశ్‌రెడ్డి వాక్యాలను కేటీఆర్, హరీష్‌రావు సమర్థిస్తూ దళితులను చిన్నచూపు చూస్తున్నారని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు. పార్టీ కార్యాలయం నుంచి అశోక జంక్షన్ వరకు ర్యాలీగా నిర్వహించి కేటీఆర్,జగదీశ్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేశారు. రాజ్యాంగాబద్దమైన పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, ప్రజా ప్రభుత్వ పాలనకు సలహాలు ఇవ్వాల్సింది పోయి సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటని మండిపడ్డారు. తమ రాజకీయ లబ్ది కోసం సీఎం రేవంత్‌రెడ్డి కుటుంబాన్ని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. దొంగ యూట్యూబ్ ఛానల్ ల ద్వారా అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. జగదీశ్‌రెడ్డిని సస్పెండ్ చేస్తే కేటీఆర్, హరీష్‌రావులు ధర్నాకు దిగడంలో ఆంతర్యం ఏమిటో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



పరకాల : దళిత స్పీకర్‌ను అవమానపరిచిన మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డిని బర్తరఫ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్పీకర్‌పై అణచిత వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం పరకాల బస్టాండ్ కూడలిలో మాజీ మంత్రి జగదీశ్వర్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు సోదా రామకృష్ణ, కుంకుమేశ్వర అలయ కమిటీ చైర్మన్ కొలుగురి రాజేశ్వర్రావు, సమన్వయ కమిటీ సభ్యులు పంచగిరి జయ్యమ్మ, చిన్నాల గోనాథ్, రంజాన్‌అలీ, ఏకు రాజు, మార్క రఘుపతి, పసుల రమేష్, పసుల విజయ, ఒంటెరు శ్రవణ్, పోరండ్ల వేణు, గడ్డం శివ, దుబాసి వెంకటస్వామి, బొచ్చు రవి, గొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

కుడా చైర్మన్ ఇనగల వెంకట రామిరెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని కూడా చైర్మన్ ఇనగల వెంకటరామిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర పదవ టెన్ని క్రైట్ క్రీడల ముగింపు సమావేశానికి హాజరైన కూడా చైర్మన్ ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తూ జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు అన్ని సదుపాయాలు అందజేస్తున్నామని, వరంగల్ జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ కొరకు జవహర్ లాల్ నెహ్రూ క్రీడా మైదానంలో క్రీడాకారులు ఆడుకోవడానికి పూర్తిస్థాయి కోర్టులు వేసుకునేలా కుడా నుండి సమకూర్చే విధంగా ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ పార్లమెంట్ సభ్యులు పసునూరి దయాకర్, తెలంగాణ రాష్ట్ర స్టేట్ కార్యదర్శి పిఎస్ వెంకటేష్, వరంగల్ జిల్లా టెన్నికాయిట్ అసోసియేషన్ అధ్యక్షులు బిఆర్ అంబేద్కర్ ఇన్చార్జి డి వై ఎస్ ఓ శ్రీమన్నారాయణ, వరంగల్ హనుమకొండ జిల్లాల కార్యదర్శులు గోకారపు శ్యాం కుమార్, అలవాల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.



చలివాగు బ్రిడ్జిపై భారీగా ట్రాఫిక్ జామ్

రెండు కిలోమీటర్ల మేర నిలిచిపోయిన వాహనాలు
ట్రాఫిక్‌లో చిక్కుకున్న అంబులెన్స్...
ఇబ్బందులకు గురైన వాహనదారులు

నవతెలంగాణ-పరకాల

హనుమకొండ-భూపాలపల్లి ప్రధాన రహదారి పరకాలలోని చలివాగు బ్రిడ్జి ట్రాఫిక్ జామ్ అయింది. సుమారు రెండు కిలోమీటర్ల మేర ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ ట్రాఫిక్‌లో అంబులెన్సు సైతం చిక్కుకుపోవడం గమనార్హం. గత కొంతకాలంగా పరకాల సువార్త బ్రిడ్జి వద్ద తరచూ ఇలాంటి పరిస్థితి ఎదురవుతున్నట్లు పలువురు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వర్షాకాల సీజన్లో చలివాగు బ్రిడ్జిపై బుంగ ఏర్పడి రోడ్డు కోతకు గురైన విషయం తెలిసిందే. ఎలాంటి ఆవంచనీయ సంఘటనలు జరగకుండా రోడ్డు కోతకు గురైన దగ్గర పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. దీంతో రోడ్డు ఇరుకుగా మారి తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నట్లు వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఈ సమస్యను హైవే అథారిటీగాని, ప్రజా ప్రతినిధులుగాని పట్టించుకోకపోవడంపై ప్రజలు వాహనదారులు అసంతప్తిని వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డు వద్ద ట్రాఫిక్ సమస్యను పునరావృతం కాకుండా చూడాలంటూ పలువురు డిమాండ్ చేస్తున్నారు.





ఎర్రగట్టుగుట్ట వెంకటేశ్వరస్వామి దర్శించుకున్న ఎమ్మెల్యే నాగరాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనంకొండ జిల్లా ఎర్రగట్టుగుట్ట పరిధిలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఆలయ ప్రధానార్చకులు ఎమ్మెల్యే నాగరాజు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.అనంతరం ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఎమ్మెల్యే నాగరాజు ఆశీర్వచనలు అందించారు. ఆలయ చైర్మన్ ధర్మకర్తలు ఎమ్మెల్యే నాగరాజు శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో నిమ్మాని శేఖర్ రావు, ఎర్ర గట్టు గుట్ట చైర్మన్ వెంకటస్వామి, కార్పొరేటర్ అనిల్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, డివిజన అధ్యక్షులు కనపర్తి కిరణ్, ధర్మకర్తలు కనపర్తి రాజు, ఈవో వెంకట్రావు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎర్రగట్టు గుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే నాయిని

ఎర్రగటు గుట్ట వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, ఈ సందర్భంగా నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం హోలీ రోజున ప్రారంభమైన ఈ ఉత్సవాలు ఐదు రోజులుగా బ్రహ్మాండంగా కొనసాగుతాయి ప్రతి సంవత్సరం వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని అదేవిధంగా ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అష్ట ఐశ్వర్యాలు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎర్రగడ్డ గుట్ట దేవస్థాన చైర్మన్ వెంకటస్వామి, కూడా చైర్మన్ వెంకటరామిరెడ్డి , సీనియర్ కాంగ్రెస్ నాయకులు వీసం సురేందర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, కనపర్తి రాజు, మాజీ జెడ్పిటిసి వెంకన్న, జన్ను రవీందర్, వీరమల్ల రంజిత్ రెడ్డి,సంపత్, రాజు ఈవో వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



పిడిఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-నడికూడ

అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పరకాల పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే.. నడికూడ మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం పరకాల పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా వాహనంలో బియ్యాన్ని తరలిస్తున్న వారు పోలీసులను చూసి పారిపోతుండగా వారిని వెంబడించి వాహనాన్ని పట్టుకొని అందులో ఉన్న ఇద్దరు వ్యక్తులను ఆరా తీయగా.. ఆ వాహనంలో పిడిఎఫ్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు తెలిపారు. చర్లపల్లి గ్రామానికి చెందిన తూర్పాటి శ్రీధర్(21), తూర్పాటి ఐలయ్యలుగా గుర్తించారు. ఇద్దరి పంచుల సమక్షంలో వాహనాన్ని పరిశీలించగా.. సుమారు 75 బస్తాలలో 40 క్వింటాళ్ల బియ్యం ఉన్నట్లు తెలిపారు. వీటి విలువ సుమారుగా రూ.లు.104000 ఉంటుందని తెలిపారు. పిడిఎస్ బియ్యంతో పాటు వాహనాన్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు వారిపై కేసు నమోదు చేశామని సీఐ క్రాంతికుమార్ తెలిపారు. వీరితో పాటు ఎస్ఐ. శివకృష్ణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ పనులు సా(ఆ)గేనా..!

గుంతలు, చుట్టూ కంచెకే పరిమితం
తవ్విన మట్టి అమ్ముకున్నట్లు ఆరోపణలు
మూడేళ్లు గడిచినా పూర్తి కానీ దుస్థితి

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులు సాగక నిలిచిపోయాయి. ఇండోర్ స్టేడియం ఎదుట బల్దియా కార్యాలయం అడ్మినిస్ట్రేషన్ భవనం నిర్మాణం కోసం 2021 నవంబర్ టెండర్ పూర్తయింది. నిబంధనల ప్రకారం ఏడాదిన్నరలో పనులు పూర్తి చేయాల్సినప్పటికీ మూడేండ్లు దాటినా ఇప్పటి వరకు గుంతలు తవ్వి చుట్టూ కంచె ఏర్పాటు చేశారు తప్ప పనులు మాత్రం ఇప్పటి వరకు ముందుకు సాగడంలేదు.



గుంతలు, చుట్టూ కంచెకే పరిమితం

కొన్ని నెలల క్రితం గుంతలు మాత్రమే తవ్వి వదిలిపెట్టడంతో వర్షం నీటితో స్విమ్మింగ్‌పూల్ తలపించింది. భద్రకాళి రోడ్డు వెళ్లే దారిలో ఉండడంతో ప్రజలకు వాటితో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చుట్టూ కంచె కట్టి పనులు చేయడం మాత్రం పూర్తిగా మర్చిపోయారని ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. టెండర్ నిబంధనల ప్రకారం కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయాల్సి ఉంది. కానీ ఆలస్యం చేస్తున్నప్పటికీ కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోకపోవడంలో ఆంతర్యమేమిటని పలువురు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అడ్మినిస్ట్రేషన్ భవనానికి శంకుస్థాపన చేసిన కొన్ని నెలల తర్వాత పనులు చేపట్టేందుకు ఆ మట్టిని తవ్వారా లేదా అమ్ముకోవడానికి తవ్వారా..! పనులు ఆలస్యమైన కొద్ది పలువురిలో అనేక అనుమానాలకు తావిస్తోందని పలువురు చర్చించుకుంటున్నారు.

నిధులు రాక పోవడంతో పనులు నిలిచిపోయాయి


బల్దియా అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణం చేయుటకు రూ.20కోట్ల అంచనాతో డీపీఆర్ పూర్తి చేసి టెండర్ పూర్తి అయింది. నిర్మాణం కోసం గుంతలు తీశారు. సీఎంఏ నిధులు కావడంతో బడ్జెట్ లేక బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ మట్టి తవ్వి వదిలేశారు. అందులో ఎవరూ పడకుండా చుట్టూ కంచె ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఉన్నత అధికారికి దృష్టికి తీసుకెళ్తాం.

బల్దియా ఇంజనీరింగ్ అధికారులు

శిథిలావస్థకు చేరుకున్న భవనంలో బిక్కుబిక్కుంటూ విధులు

ప్రస్తుతం ఉన్న బల్దియా అడ్మినిస్ట్రేషన్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో వర్షం కురిస్తే నీరంతా భవనంలోకి చేరి విలువైన దస్త్రాలు తడుస్తున్న పరిస్థితులు నెలకొన్నాయి. అయినప్పటికీ ఉన్నత అధికారులు వెళ్లి కనీసం పరిశీలించిన దాఖలాలు కూడా కనబడలేదని పలువురు వాపోతున్నారు. ఇంత ఇబ్బందుల్లో కార్యాలయ సిబ్బంది ఇబ్బంది పడుతుంటే గతంలో అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని శంకుస్థాపనలు చేసినప్పటికీ ఇప్పటి వరకు పనులు పూర్తి కాకపోవడం వల్ల ఈ ఏడాది బల్దియా కార్యాలయ సిబ్బంది వర్షాకాలంలో బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తించాలా అనే సంశయం నెలకొని ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి అడ్మినిస్ట్రేషన్ భవన నిర్మాణ పనులు సాగేటట్లు చేసి పనులు పూర్తి చేయాలని పలువురు అనుకుంటున్న వారు లేకపోలేదు.

తలాపునే పాకాల సరస్సు..
సాగునీరు అందక..
పొలాలకు బీటలు



- మొట్లపాయ పారకంలో ఎండుతున్న పంట పొలాలు
- పంట కాలువలు మరమ్మత్తు చేసి నీరు అందించాలని రైతన్నల వేడుకోలు

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలో పాకాల సరస్సు ఉండటంతో రెండు పంటల వరిసాగుకు రైతులు అధిక ప్రాధాన్యత ఇస్తుంటారు. సరస్సు నిండా నీరు.. పర్యవేక్షించే అధికారులు.. అయినా మండలంలో సాగునీరు అందక పంట పొలాలు ఎండుతున్న వైనం కనిపిస్తుంది. మండలానికి తలాపున పాకాల సరస్సు ఉండి, పుష్కలంగా సాగునీరు ఉండటంతో మండలం ధాన్యాగార కేంద్రంగా పేరుగాంచింది. పాకాల ఆయకట్టు ప్రాంతంలో సుమారు 30వేల ఎకరాలకు పాకాల సరస్సు ద్వారా సాగునీరు అందుతుంది. ఇది ఇలా ఉండగా అధికారులు యాసంగి పంట సాగుకు 100శాతం తైబందీ ప్రకటించి, చివరి ఆయకట్టు పంట పొలాలకు సైతం సాగునీరు అందిస్తామని ప్రకటించడంతో రైతులు యాసంగి పంట సాగు వైపు మొగ్గుచూపారు. అయకట్టు కింద ఉన్న ప్రతి రైతు వరి పంట సాగుకు ప్రాముఖ్యత ఇచ్చారు. ఈ తరుణంలో పంట పొలాలకు పూర్తిస్థాయి సాగునీరు అందక పంట పొలాలు బీటలు బారిన పరిస్థితి మండలంలో నెలకొంది.

పంట కాలువలు మరమ్మత్తు చేయాలి

పంట కాలువలు మరమ్మత్తు చేయాలని, పూర్తిస్థాయిలో పంట కాలువలు మరమ్మత్తు చేస్తే తప్ప కిందిస్థాయి పొలాలకు నీరు అందదని రైతులు పేర్కొన్నారు. పాకాల సరస్సు నుండి సాగునీరు అధికంగా విడుదల చేయాలని, అధికారులు సమయపాలన పాటించి కొంత ఎక్కువ సేపు వదిలేలా తూములు ఎత్తాలని రైతుల కోరు తున్నారు. అధికారులు, ప్రజా ప్రతి నిధులు స్పం దించి చివరి ఆయ కట్టు పంట పొలాలకు సైతం సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని రైతులకు అండగా నిలవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కరించి.. సాగునీరు అందిస్తాం

మొట్లపాయ పారకం, ఐనపల్లి శివారు గుడి పంపు పారకాలకు సాగునీరు అందడం లేదని సమాచారం అందింది. మండలానికి కాలువ పారకాల ద్వారా సరిపడా సాగునీరు అందుతుంది. పంట కాలువల సమస్య కొంత మేర ఉంది. సమస్య పరిష్కరించి పంట సాగుకు సరిపడా నీరు అందిస్తాం. రైతులు ఆందోళనల చెందొద్దు.

ఇరిగేషన్ ఏఈ రమేష్

బీటలు వారుతున్న పంటల పొలాలు

మండలంలోని సంగెం కాలువ పారకం కింద పెద్దమ్మ గడ్డ మొట్లపాయ పారకం, ఐనపల్లి శివారు గుడి పంపు పారకాలకు సాగునీరు అందక పంట పొలాలు బీటలు బారుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైనున్న రైతులు పొదుపుగా సాగునీరును ఉపయోగించుకోకపోవడంతో సాగునీరు వృథా అవుతుందని, కాగా కింద ఉన్న పంట పొలాలకు పూర్తిస్థాయిలో సాగునీరు అందడం లేదని పంటలు ఎండుతున్న రైతులు మానసిక క్షోభకు గురవుతున్నారు.

పది రోజులుగా నీళ్లు మా పొలందాకా రావడంలేదు



మొట్లపాయ పారకం కింద రెండు ఎకరాలు సాగు చేస్తున్నాను.. ఎంతో పెట్టుబడి పెట్టి పొలాన్ని సాగు చేస్తుంటే.. చివరికి పది రోజులుగా సాగునీరు అందక పంట పొలం ఎండిపోయే పరిస్థితి ఉంది. చేతికొచ్చే దశలో నీళ్ల లేకపోవడంతో పొలమంతా మాడి పోతుంది. వ్యవసాయం చేయ డంలో కష్టమే తప్ప లాభం లేదు.. అధికారులు స్పందించి సాగునీరు అందించకపోతే.. పంట ఎండిపోయే పరిస్థితి ఉంది.

-వనపర్తి రాములమ్మ (ఖానాపురం మహిళా రైతు)

నీళ్లు అందక పొలమంతా ఎండిపోయింది



సంగెం కాలువ పారకం కింద మొట్లపాయ పారకంలో సుమారు 30ఎకరాలు సాగు చేస్తున్నాను. పదెకరాలకు సరిపడా సాగునీరు అందక వరి పొలం బీటలు బారాయి. అదునుకు నీళ్లఅందక పోవడంతో దిగుబడి తగ్గే అవకాశం ఉంది. ఎంతో కష్టపడి పెట్టు బడి పెట్టి వరిసాగు చేస్తున్నాం. అధి కారులు స్పందించి పంట పొలాలకు సరిపడా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి.

బోడ పూలు (ఖానాపురం రైతు)

ఘనంగా డీజీ శ్రీనివాస్ కుమార్తె వివాహం

- హాజరైన సీపీఐ(ఎం) నాయకులు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా గ్రామానికి చెందిన డీజీ శ్రీనివాస్ కుమార్తె వివాహం ఆదివారం ఘనంగా జరిగింది. సీపీఐ(ఎం) నాయకులు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బీరెడ్డి సాంబశివ, మండల కార్యదర్శి సోమ మల్లారెడ్డి, నాయకులు తుమ్మల వెంకటరెడ్డి, చిట్టిబాబు, ఆగిరెడ్డి, ఎండీ దావూద్, గొంది రాజేష్, అంబాల మురళి, వై కృష్ణ, పురుషోత్తం రెడ్డి, లోకు రమేష్, గుండు రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నేడు గుడిసెవాసుల ధర్నాకు కదిలి రావాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దావూద్

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటీడీఏ

ఎన్నో సంవత్సరాలుగా అరకొర వసతులతో కాలం వెళ్లదీస్తున్న గుడిసెవాసుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఐటీడీఏ ముందు నేడు చేపట్టే ధర్నాకు అందరు కలిసి రావాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దావూద్ ఆదివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దావుద్ మాట్లాడుతూ వాజేడు మండలం మండపాక ప్రాంతంలో వేసుకున్న గుడిసెలకు వసతులు కల్పించాలని పలుమార్లు వినతులు సమర్పించినప్పటికీ అధికారుల్లో చలనం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం మండపాక నుండి ఐటిడిఏ వరకు సుమారు 300 మందితో పాదయాత్రగా ర్యాలీ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ వస్తున్నట్లు తెలిపారు.

గుడిసెవాసుల కన్నీటి కష్టాలు

-అధికారుల కక్షసాధింపు చర్యలకు బలౌతున్న ఆదివాసీలు -చెలిమ నీరు, గుడ్డి దీపమే ఆధారం

నవతెలంగాణ-వాజేడు

దశాబ్దాల కాలం నుండి ఏటా వచ్చే గోదావరి వరద ముంపునకు గురౌతూ, వరదలు వచ్చినప్పుడల్ల పునరావాస కేంద్రాలలో తలదాచుకుంటూ, వరదలు తగ్గుముఖం పట్టాక బురద,చెత్తతో నిండిపోయిన ఇంటిలో బిక్కుబిక్కు మంటూ విషజ్వరాలు, అంటువ్యాధుల బారిన పడుతూ ముంపు ప్రాంత మండల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అయినా పాలక ప్రభుత్వాలు, అధికారులు, ముంపు ప్రాంతాల ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయాయి,

ఎన్నో ఏళ్ల గోదావరి వరద ముంపు ప్రాంత మండల ప్రజల నిరీక్షణకు పరిష్కారం చూపేందుకు ఎర్రజెండా పార్టీ, మండల కేంద్రంలో గుట్ట ప్రాంత ప్రభుత్వ భూమిలో పోరాట రూపంలో గుడిసెలు వేయించి శాశ్వత పరిష్కారం మార్గానికి సుగమం చేసింది. కాగా, గత సంవత్సరన్నర కాలం నుండి గుడిసెవాసులు అక్కడ నివాసం ఉంటున్నారు. ఎండకు ఎండుతూ, వానకు తడుస్తూ, చెట్టు, చేమ, పుట్టా పురుగులతో చిమ్మ చీకట్లో ప్రాణాలు అరచేత పెట్టుకొని నివాసం ఉంటున్నారు. తాగేందుకు నీళ్ల లేక చెలిమ నీరే తాగుతూ, విద్యుత్ సౌకర్యం లేక భయానక వాతావరణంలో గుడిసె వాసులు జీవనం సాగి





స్తున్నారు. తమ సమస్యలు పరిష్కారించాలని ఆందోళనల రూపంలో మండల అధికారులకు, జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పిఓ వినతిపత్రాలు పెట్టుకున్న గుడిసె వాసుల బాధలను అధికారులు పట్టించుకోవడం లేదని ఆవేదన చెందుతున్నారు. గుడిసెవాసులకు చెలిమ నీరు ఆధారంగా సంవత్స



రన్నర కాలం నుండి జీవిస్తున్నారు. సురక్షిత మైన నీరు లేని కారణంగా రోగాల బారినపడుతున్నారు.రోగాలతో హాస్పిటల్‌కి వెళితే గుడిసెవాసులకు వైద్యం నిరాకరిస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. కరెంట్ వసతి లేకపోవడంతో చిమ్మ చీకట్లో గుడ్డి దీపం తోనే కాలం వెల్లదీస్తున్నారు. చెట్టు చేమ ఉండటం వల్ల విషసర్పాల భయంతో బతుకుతున్నారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోవడం వలన అధికారులు కనీస అవసరాలు కల్పించకుండా సమస్య లను దాటావేస్తూ, సౌకర్యాలు కల్పించకుండా గుడిసెవాసులను నివాసం ఉండకుండా వెళ్లగొట్టేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని గుడిసెవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అడవిలో వున్న వన్య ప్రాణులకు సైతం వాటి దాహార్తి తీర్చేందుకు లక్షల రూపాయలు ఖర్చు



వైద్యం నిరాకరణ ...

గుడిసె వాసులు అనే నెపంతో వారికి వైద్యం కూడా అందించకుండా వైద్యాధికారులు నిరకరిస్తున్నారని, అడిగితే మీకు వైద్యం చేయమని తేల్చి చెబుతున్నారు. ఫలితం గా ఇటీవలే 55 రోజుల పాపకు సరైన సమయం లో టీకా అందించక పోవడంతో పాప చనిపోయిన ఘటన జరిగింది.

చేస్తున్న ప్రభుత్వాలు, ఇంటి జాగలేని ఆదివాసీలు పేదలు, ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే, వారికి తాగడానికి నీళ్లు కూడా ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులకు గురి చేయడంపై పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సౌకర్యాలు కల్పించాలి



అధికారులు పట్టించు కోవడం లేదు. తాగటానికి నీళ్ల, కరెంట్ లేకుండా చాలా ఇబ్బంది పడుతున్నాం. అధికారులకు ఎన్నిసార్లు దరఖాస్తులు పెట్టుకున్న పట్టించుకోవడం లేదు. మాకు నీళ్ల కరెంట్ సౌకర్యాలు కల్పించాలి.

-యాలం నాగమణి, గుడిసెవాసి

ఇబ్బంది పడుతున్నాం



ఏటా వచ్చే గోదావరి వరదలతో ఇండ్లు, ఊర్లు మునిగి ఇబ్బంది పడుతున్నాం. అందుకే ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్నాం. సంవత్సరం కు పైగా ఉంటున్న మాకు సౌకర్యాలు కల్పించాలి.

-టింగ బుచ్చయ్య, గుడిసెవాసి

ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తాం..



గత సంవత్సరన్నర కాలం నుండి నివాసం వుంటున్న పేదలకు నీరు, కరెంట్, ఇంటి పన్నులు లాంటి సౌకర్యాలు కల్పించడం లో అధికారులు విఫలమయ్యారు. పేదలకు సౌకర్యాలు కల్పించకపోతే ప్రత్యక్ష పోరాటాలు నిర్వహిస్తాం.

-కొప్పుల రఘుపతి, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, వాజేడు

ఇబ్బందులుకు గురిచేయడం సరికాదు



వాజేడు మండలం మండపాక వద్ద వున్న ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ఆదివాసులకు ఇతర పేదలకు కనీస వసతులు కల్పించాలి. సంవత్సరం పైగా నివాసం ఉంటున్న వారిని అధికారులు పట్టించుకొక వారిని ఇబ్బందులకు గురి చేయడం సరైంది కాదు.

-కుర్సం ప్రవీణ్, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి,వాజేడు

దొంగనోట్ల కలకలం !

నవతెలంగాణ-గణపురం

మండలంలో దొంగనోట్ల చలామణి జరుగుతుంది. రూ.100, రూ.200 నోట్లు మార్కెట్‌లోకి గుట్టు చప్పుడు కాకుండా చలామణి చేస్తున్నారు. తాజాగా మండల కేంద్రానికి చెందిన తంప్సప్ ఏజెన్సీ నిర్వాహకుడికి నకిలీ రూ.100 నోటు, రూ.200 నోటులు వచ్చాయి. ఆ వ్యక్తి కలెక్షన్‌లో భాగంగా వచ్చిన ఆ డబ్బులను గణపురం యూనియన్ బ్యాంకులో గత నాలుగు రోజుల కిందట జమ చేస్తుండగా బ్యాంక్ క్యాషియర్ గమనించి దొంగ నోట్లుగా గుర్తించి నోట్లను చింపివేసిన ఘటన వెలుగులోకొచ్చింది. అవి కాకుండా మరో రెండు నోట్లు వచ్చినట్లు బాధితుడు తెలిపాడు. ఆదివారం కూడా మూడు దొంగ నోట్లు రూ.200 రెండు, రూ.100 ఒకటి వచ్చింది. కాగా వరుసగా దొంగనోట్లు రావడంపై మండలంలో దొంగ నోట్ల చలామణి భారీగా జరుగుతున్నట్లు తెలుస్తోంది. గతంలో రూ.500 నోట్లు చలామణి అయిన సందర్భాలున్నాయి. ఈ క్రమంలో రూటు మార్చి నకిలీ రూ.100, రూ.200 నోట్లపై దృష్టి పెట్టి చలామణి చేస్తున్నారు. గణపురం మండలంలోని ధర్మరావుపేట. గణపురం, గాంధీనగర్, మైలారం, భూపాలపల్లి మండలం గుర్రంపేట, గ్రామాల్లో దొంగనోట్ల చెలామని ఎక్కువగా ఉన్నట్టు సమాచారం. చిరు వ్యాపారులకు రాత్రిపూట నకిలీ నోట్లు ఇస్తూ మోసాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కిరాణా షాపులో దొరికే చిల్డ్రన్స్ నోట్లతో కొందరు ఈ వ్యాపారం చేస్తున్నారని సమాచారం. కొందరు ఆకతాయిలు కిరాణం, బెల్ట్ షాప్, బజ్జీల బండ్ల వద్ద ఈ నోట్లను చలామని చేస్తున్నట్టు తెలిసింది.

మా దృష్టికి రాలేదు.. : ఎస్సై రేఖ అశోక్

దొంగనోట్ల చలామని మా దృష్టికి రాలేదు. వస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఎవరికైనా దొంగనోట్లు కనిపిస్తే పోలిస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి. విచారణ చేపట్టి ఎంతటి వారైనా వదిలి పెట్టం. గతంలో దొంగ నోట్ల చలా మణి చేసిన వారిపై నిఘా పెడతాం. కిరాణాషాపులు, వర్తక వ్యాపారులు నోట్లు చూసి తీసుకోవాలి. ఎవరికైనా నోట్ల పై అనుమానం వస్తే మాకు సమాచారం ఇవ్వాలి.





తీగలవాగు ప్రాజెక్టుకు

మోక్షం కలిగేనా !?

- ఏండ్లుగా నిరుపయోగంలోనే...

నవతెలంగాణ-మల్హర్‌రావు

చిన్న నీటి వనరులను రక్షించాలనే ఉద్దేశ్యంతో 1975లో మండలంలోని ఉమ్మడి పెద తూండ్ల గ్రామ పంచాయతీ సమీపంలోని తీగల వాగుకు అడ్డంగా ఆనకట్టను రూ.13 లక్షల వ్యయంతో నిర్మించారు. కానీ 1978లో ఆనకట్టకు గండి పడ డంతో ప్రాజెక్టులో నీరు నిలువలేదు. 1986లో కురిసిన భారీ వర్షాలకు కోట్టుకుపోయింది. అప్పట్టి నుంచి ఈ ప్రాజెక్టును పట్టించుకున్న పాపాన పోలేదు. దాదాపు ఇరువై ఏళ్ల అనంతరం 2002లో రూ.1.40 కోట్లతో ప్రతిపాదనలు పంపినప్పటికీ అప్పటి ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే జలయజ్ఞం కార్యక్రమం చేపట్టడంతో ఈ ప్రాజెక్టుకు మోక్షం లభించింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా దివగంత నేత వైఎస్ రాజశేఖరరెడ్డి చేపట్టిన బస్సు యాత్ర సందర్భంగా ఈ ప్రాజెక్టు గురించి స్థానిక నాయకులు ప్రస్థావన తీసుకువచ్చారు. అనంతరం అప్పటి ఎమ్మెల్యే ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు చొర వతో 2006లో ప్రాజెక్టు ఆధునీకరణకు రూ.3.74 కోట్లతో ప్రాజెక్టు పనులు చేపట్టేందుకు 456 జీఓను జారీ చేశారు.దీంతో టెండర్ ప్రక్రియ ముగిసిన తర్వాత పనులు ప్రారంభించారు. కాంట్రాక్టర్ పనుల నిర్వహణలో తీవ్ర అలసత్వం ప్రదర్శించడంతో రెండు నెలల కాలంలోనే కురిసిన భారీ వర్షానికి మరోసారి ఆనకట్టకు భారీ గండి పడింది. ప్రాజెక్ట్ పనులు పూర్తికాకుండానే గండి పడటంతో తమ తప్పును సమర్ధించుకునేందుకు అధికారులు తప్పంతా కాంట్రాక్టర్‌పై నెట్టారు. కోట్లా రూపాయలతో నిర్మిస్తున్న ప్రాజెక్ట్ పనీ తీరు పర్యవేక్షించాల్సిన బాధ్యత ఆశాఖ అధికారులపై ఉందనే విషయాన్ని మరిచి పోవడాన్ని రైతులు తీవ్రంగా విమర్శించారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు తీగల వాగును అనుసాందనం చేస్తే మరమ్మతు పనులు జరిగే అవకాశం ఉంటుందని గ్రామస్తులు తెలుపుతున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే దీని కింద 1029 ఎకరాల భూమి సాగులోకి వస్తుందని పేర్కొంటున్నారు. తీగలవాగు ప్రాజెక్టు గండి పడటంతో ప్రాజెక్టు కింద భూములు నష్టపోయిన ముంపు రైతులకు నష్టపరిహారం అందించారు. ప్రాజెక్టు కింద సుమారుగా 71 మంది రైతుల వద్ద నుంచి అధికారులు 84 ఎకరాల భూములను సేకరించి పరిహారం అందించారు. అయితే తీగలవాగు ప్రాజెక్టు నిరుపయోగంగా ఉందని, ప్రాజెక్టు పూర్తి అయ్యి అందుబాటులోకి వస్తే నీళ్లు వస్తాయని రెండు పంటలు పండుతాయి.పనులు ప్రారంభించి పనులు పూర్తి చేయాలని ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

నివేదిక సమర్పించాం : రంజిత్, ఇరిగేషన్ ఏఈ

పెదతూండ్ల తీగల వాగు ప్రాజెక్టు మరమ్మ తులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభు త్వానికి సమర్పించాం. మరోసారి పాత ప్రతిపాదనతో కలిపి నూతనంగా కూడా ప్రతిపాదనలు చేసి ఉన్నతాధికారులకు సమర్పించాం. అనుమతులు రాగానే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం.

ఓపెన్ కాస్టులను రద్దు చేయాలి : తెలంగాణ ప్రజా ఫ్రంట్



నవతెలంగాణ-భూపాలపల్లి

ఉత్తర తెలంగాణలో ఉన్న ఓపెన్ కాస్టులను వెంటనే రద్దు చేయాలని తెలం గాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కన్వీనర్ రాచమోని నాగభూషణ్ డిమాండ్ చేశారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాతాల రాజన్న భవన్‌లో తెలంగాణ ప్రజాప్రజా ఫ్రంట 3వ మహాసభలను జిల్లా కో కన్వీనర్ దుబాసి పార్వతక్క అధ్య క్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం జరిగిన, ప్రజాస్వామిక తెలంగాణ రాలేదన్నారు. మొన్న కేసీఆర్ దొరల పాలన వస్తే నేడు రేవంత్‌రెడ్డి పాలనలో రెడ్డిలు రాజ్యం ఏలుతు న్నారని తెలిపారు.పేదలకు నిధులు,నియామకాలు వచ్చి,ఆకలి రాజ్యం తీరాలంటే ప్రజాస్వామిక తెలంగాణ కోసం వామపక్షాలు కలిసి మరో పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. బీజేపీ కేంద్రంలో నల్ల, ఉప చట్టాలను తీసుకొచ్చి పేద, అణగారిన, దళిత, గిరిజన ప్రజలను అణచివేసిందన్నారు. తెలంగాణలో వనరుల దోపిడీని అరికట్టి,స్థానిక ప్రజలకు అందేలా చూడాలన్నారు. కార్పొరేట్ విద్య, వైద్యం అరికట్టి ఉచితంగా విద్య,వైద్యం అందించాలని కోరారు. ప్రాజెక్టుల పేరుతో కోట్ల ప్రజాధనం దుర్వినియోగమైందని, వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కో కన్వీనర్ రమాదేవి, రాష్ట్ర కో కన్వీనర్ మోంతిని సంజీవ్ రావు,పౌరహక్కుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మదన కుమారస్వామి, ఎస్.ఎస్.ఏఫ్ రాష్ట్ర అధ్యక్షుడు చారువాక, యువైఏఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు అక్కల బాపు యాదవ్,టియుడబ్ల్యూజె (ఐజేయు) జిల్లా కోశాధి కారి చింతల కుమార్‌యాదవ్, సింగరేణి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కామెర్ల గట్ట య్య, ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి ముదుతన పల్లి ప్రభాకర్, విప్లవ రచయితుల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు బాలసాని రాజయ్య, సీపీఐఎంఎల్ రెబరెబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, తెలంగాణ జనసమితి జిల్లా అధ్యక్షుడు రత్న కిరణ్, సిపియుఎస్ ఐ జిల్లా కార్యదర్శి వావిలాల లక్ష్మన్ పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

తెలంగాణ ప్రజా ఫ్రంట్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షురాలుగా కుడిమేత సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా దుబాసి పార్వతి, సహాయ కార్యదర్శిగా మిణుగు నగేష్,కోశాధికారిగా రాగం విజయ్ కుమార్, అధికారప్రతినిదిగా ఆకుల లలిత,కార్యవర్గ సభ్యులుగా ఎడ్ల శ్రీనివాస్, డబ్బేడ నగేష్,లావణ్య,ముడుతనపల్లి ప్రభాకర్,రాములు,శంకర్ ఎన్నికయ్యారు.

ఎస్టీ-ఏ జాబితాలో చేర్చాలి : ఎరుకల సంఘం

నవతెలంగాణ-కాళేశ్వరం

ఎరుకలను ఎస్టీ-ఏ లో చేర్చాలని ఎరుకల సంఘం భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సుభాష్ అన్నారు. ఆదివారం మహదేవపూర్ మండలం కాళే శ్వరంలో భూపాలపల్లి, మంచిర్యాల, మహారాష్ట్రలోని గడ్చిరోలి జిల్లా నాయ కుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లా డారు. ఆర్థికంగా వెనుక బడిన ఎరుకలను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి అన్ని విధాలుగా ఆదుకోవాలని అన్నారు. మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు దుగ్యాల బాపన్న, భూపాలపల్లి జిల్లా యూత్ అధ్యక్షుడు అంగిడి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షుడు దుగ్యాల రాము, మంచిర్యాల జిల్లా గౌరవ అధ్యక్షులు దుగ్యాల పోశం, మహాదేవపూర్ మండల అధ్యక్షుడు శ్రీరాముల పోచయ్య, మండల కార్యదర్శి సుల్తాన్, స్థానిక నాయకులు దుగ్యాల రాము, దుగ్యాల పోశం, పోచయ్య, సుధాకర్ శ్రీరాముల రమేష్, శ్రీరాముల నాగ రాజు, సుల్తాన్, తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ మొండయ్య ఆర్థికసాయం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన ఆకుల లక్ష్మీ,ఇందారపు రాజయ్య, ఇందారపు రాజమ్మ బాధిత కుటుంబాలతో పాటు, ఇటీవల అగ్ని ప్రమాదంలో ఇండ్లు కాలిపోయిన ఇందారపు కుమార్, రవిని ఆదివారం తాడిచెర్ల పీఏసీఎస్ చైర్మన్ మొండయ్య పరమార్శించి ఆర్థిక సాయం అందజేశారు. అధైర్య పడొద్దు, ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య,కటకం శ్రీనివాస్,కుంట సది, బూడిద రాజా సమ్మయ్య, ఆకుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో కేంద్రంపై పోరాడాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జాతీయ నూతన విద్యా విధానం రద్దు కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పై భగత్ సింగ్ స్ఫూర్తితో ఉద్యమించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామర కిరణ్ తెలిపారు. భగత్ సింగ్ 94 వ వర్ధంతి ఉత్సవాల సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం భూపాలపల్లి నుండి మహదేవ్ పూర్ వరకు బైక్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దామెర కిరణ్ మాట్లాడుతూ... దేశం కోసం తన ప్రాణాలు అర్పించిన భగత్ సింగ్‌ని ఆదర్శంగా తీసుకొని విద్యారంగంలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి, బీజేపి ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన విద్యా విధానం రద్దు కోసం ఉద్యమించాలన్నారు. స్వాతంత్ర్య హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ప్రశ్నించాలంటే భగత్‌సింగ్‌ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. నేటికీ ఈ దేశంలో 70 శాతం మంది ప్రజలకు కనీసం ఉంటానికి ఇల్లు లేదని, నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బొడ్డు స్మరణ కుమ్మరి రాజు,జిల్లా కమిటీ సభ్యులు అర్జున్, సాగర్, సతీష్, వంశీ, లక్ష్మణ్, రామ్ తదితరులు పాల్గొన్నారు.



దళిత స్పీకర్‌ను అవమానించడం బాధాకరం

అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి దిష్టి బొమ్మ దహనం

నవతెలంగాణ - ములుగు

దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల బీఆర్ఎస్ నాయకులు అవమానించేలా మాట్లాడడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. స్పీకర్ పై బీఆర్ఎస్ ఏమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ జగదీష్ రెడ్డి దిష్టి బొమ్మ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కలిసి ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలో దహనం చేశారు. ఈ సందర్భంగా పైడా కుల అశోక్ మాట్లాడుతూ దళితులను అవమానించడమే బీఆర్ఎస్‌పని అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలు ఇప్పుడిప్పుడే అధికారంలో భాగస్వామ్యం అవుతున్నారని, అది చూసి తట్టుకోలేక అవమానకరంగా మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలనలో చేయని అభివృద్ధి 10 నెలల్లో తాము చేస్తే ఓర్వలేక అక్కసు వెలిబుచ్చుతున్నారని అన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, యూత్ నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల : అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల అవమానకరంగా మాట్లాడిన సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి శాసన సభ సభ్యత్వాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేస్తూ ఆదివారం టేకుమట్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటిఆర్, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్. యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షులు బండ శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నాంపల్లి వీరేశం, బొల్లికొండ రాజయ్య, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, కనుమరుగుల సదయ్య, మండల ప్రధాన కార్యదర్శులు సదానందం, రవి, రమేష్, వీవర్స్ సెల్ జిల్లా అధ్యక్షుడు సంపత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఐలయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అనిల్, కాంగ్రెస్ మండల మహిళా అధ్యక్షురాలు కుమ్మరి రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



మహదేవపూర్ : అసెంబ్లీ సమావేశంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో జగదీష్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. మండల అధ్యక్షులు అక్బర్ ఖాన్, బ్లాక్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ అధ్యక్షులు నగేష్‌యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు లేతకారి రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి చేకూర్తి శంకరయ్య, తిరుపతిరెడ్డి, టౌన్ అధ్యక్షులు నాయిము, సీనియర్ నాయకులు వామన్ రావు, కోట సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

పలిమెల మండలంలో...

అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ పట్ల అనుచితంగా మాట్లాడిన బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కేటీఆర్, జగదీశ్వర్‌రెడ్డి దిష్టి బొమ్మను పలిమెల మండలంలో దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుండెబోయిన చిన్నాన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దందేర రాజేందర్ ఆధ్వర్యంలో దిష్టి బొమ్మ దహనం చేశారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గుండెబోయిన వెంకటస్వామి మండల ఎస్సీ సెల్ సారయ్య సీనియర్ నాయకులు మందుల తిరుపతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

గణపురం : రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పట్ల ఏకవచనంతో మాట్లాడి సభ మర్యాదలుమంట కలపారని విమర్శిస్తూ ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే జగదీశ్వర్‌రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేశారు. సొసైటీ చైర్మన్ కన్నె బోయిన కుమార్‌యాదవ్, మాజీ ఎంపీపీ ఎర్రబెల్లి రామేశ్వర్‌రావు, మాజీ జెడ్పీటీసీ మోటపోతుల శివ శంకర్‌గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మాజీ కోఆప్షన్ సభ్యులు చోటేమియా, బీసీ సెల్ మండల అధ్యక్షుడు మేడిపల్లి రాజు, రైతు విభాగం మండల అధ్యక్షుడు చింతిరెడ్డి సమ్మి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టు సానుభూతిపరుల లొంగుబాటు : ఏఎస్పీ



నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

మావోయిస్టు పార్టీ సానుభూతిపరులు ఇద్దరు లొంగిపోయినట్లు ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆదివారం తెలిపారు. ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఉసురు జిల్లా పూజారి కాంకేర్ గ్రామానికి చెందిన సిఎన్‌ఎం సభ్యుడైన మడ వి కోస మలేషియా సభ్యురాలైన మడకంసోడి అలియాస్ జోగి పార్టీ సిద్ధాంతాలతో విసుగుచెంది జనజీవన ప్రవంతిలో కలవడానికి లొంగిపోయినట్లు తెలిపారు. పార్టీలో ఇంకా ఎవరైనా జన జీవనంలో కలవాలని ఆలోచన ఉంటే సరెండర్ కం రిహాబిలిటేషన్ విధానాన్ని సద్వినియోగం చేసుకొని పోలీసుల ఎదుట ధైర్యంగా లొంగిపోవాలని ఏఎస్పీ పిలుపునిచ్చారు.

'నిర్మల గీతాంబా' ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ మల్లూరు హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో ఆదివారం వరంగల్ జిల్లా డిస్ట్రిక్ట్ అండ్ సేషన్స్ కోర్టు ప్రిన్సిపాల్ జడ్జి నిర్మల గీతాంబా ఆమె స్నేహితులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. గీతాంబకు ఆలయ అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయ చరిత్ర, హేమాచల విశిష్టతను వారికి వివరించి స్వామి శేష వస్త్రాలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు ఎస్సై టివిఆర్ సూరి. ఆలయ పూజారులు పవన్ కుమారాచార్యులు, ఈశ్వర్ చంద్‌శర్మ తదిత రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
4
జనగామ
సోమవారం మార్చి 17, 2025
www.navatelangana.com

సీఎం సభకు తరలివెళ్లిన నాయకులు

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ సమీపంలోని శివునిపల్లి వద్ద ఆదివారం నిర్వహించిన ముఖ్యమంత్రి సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. డీసీసీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి సూచన మేరకు కార్యకర్తలు వివిధ గ్రామాల నుండి వాహనాల్లో తరలి వెళ్లారు. జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిరా కృష్ణ స్వామి, మండల పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మెరుగు బాలరాజుగౌడ్, మాజీ కౌన్సిలర్ మేడే శ్రీనివాస్, మున్సిపాలిటీ మాజీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ రామచంద్రం, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి తదితరులు తరలి వెళ్లినవారిలో ఉన్నారు.

సీఎం రేవంత్ రెడ్డికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



స్టేషన్‌నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రజా పాలన బహిరంగ సభకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరు కావడంతో ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి అధికంగా నిధులు కేటాయించి పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్ పనులను పునరుద్ధరించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని, నిధులను మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి వినతి పత్రాన్ని అందజేశారు.



అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికే సాధ్యం

- సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకువెళ్లాలి
- సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

రాష్ట్ర అభివృద్ధితోపాటు పేద ప్రజల సంక్షేమం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికే సాధ్యమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి, కొడకండ్ల, దేవరుప్పుల మండలాలకు చెందిన 76 మంది లబ్ధిదారులకు రూ.26 లక్షల 80 వేల సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ పదేళ్ల పాలనతో పోల్చి చూస్తే 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించామని, అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించామని తెలిపారు. . కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించేముందు పదేళ్ల పాలన గురించి చర్చ పెట్టాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైతుల పంటలను కాపాడుకునేందుకు దేవాదుల అధికారులతో నిత్యం సాగునీరు అందించాలని ఆరాటపడ్డానని. మనం చేస్తున్న కృషిని బిఆర్ఎస్ నాయకులకు కనిపించడం లేదని ఎద్దేవా చేశారు. కార్యకర్తలు అందరూ కలిసిమెలిసి ఉంటేనే ప్రతిపక్షాల విమర్శలకు తావుండదని, కార్యకర్తలు అందరూ ఐక్యంగా ఉండాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, సంక్షేమ పథకాలు అందుకుంటున్న అర్హులైన పేదలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సూచించారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, తొర్రూరు సొసైటీ చైర్మన్ గోనె మైసిరెడ్డి, పాలకుర్తి, కొడకండ్ల మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధారావత్ సురేష్ నాయక్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, జిల్లా మాజీ కో-ఆప్షన్ సభ్యులు ఎండీ.మదర్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, నాయకులు లావుడియా భాస్కర్‌నాయక్, నలమాస రమేష్ గౌడ్, బండిపెల్లి మనమ్మ, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అనుసరించిన విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తుంది

- ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



గత బీఆర్ఎస్ పార్టీ అనుసరించిన విధానాలే నేటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్టేషన్ ఘన్‌పూర్ పర్యటనకు ఆదివారం వచ్చిన సందర్భంగా శనివారం అర్ధరాత్రి నుండి పోలీస్ అధికారులు సీపీఐ(ఎం) జిల్లా నాయకులను, ప్రజాసంఘాల నాయకులను, ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌లో పెట్టి సభ పెట్టుకోవడం సిగ్గుచేటని ఈసందర్భంగా విమర్శించారు. గత బీఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో కూడా ముఖ్యమంత్రి వచ్చినా, మంత్రులు, ఎమ్మెల్యేలు వచ్చినా ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌లో బంధించి కార్యక్రమాలు నిర్వహించుకునేవారని తెలిపారు. అభివృద్ధి చేశాం, అందరిని ఆదుకున్నామని చెప్పే ప్రభుత్వాలు పర్యటనకు వస్తే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం ఎందుకని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నియంతృత్వ పద్ధతిని విమర్శించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రజాస్వామ్యాన్ని కూనిచేస్తూ ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, సభలకు అనుమతి ఇవ్వకపోవడం లాంటి పద్ధతులను అనుసరిస్తుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయాలని ప్రయత్నించిన ఏ ప్రభుత్వం కూడా మనుగడ లేకుండా పోయిందన్నారు. పోలీసు వారు కూడా అతి ఉత్సాహాన్ని ప్రదర్శించి ప్రభుత్వ మెప్పు పొందాలని అనుకోవడం సరైంది కాదన్నారు. రాజ్యాంగం ప్రకారం సమస్యలపై నిరసన చెప్పే హక్కు ఉంటుందన్నారు. దాన్ని మర్చిపోయి అరెస్టు చేయడం సరైంది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు అదే పద్ధతి పాటిస్తే రాబోయే కాలంలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపిస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని కోరారు.

అక్రమ అరెస్టులను ఖండించండి

- ప్రతిపక్ష నాయకుల అరెస్టు అప్రజాస్వామికం
- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపీ

నవతెలంగాణ-జనగామ



రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడాన్ని సీపీ ఐ(ఎం) జిల్లా కమిటీ స భ్యులు బూడిద గోపి తీవ్ర ంగా ఖండించారు. ఆది వారం స్టేషన్‌ఘన్‌పూర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) నాయకులు బూడిద గోపి, జోగు ప్రకాష్‌తో పాటు, ప్రజా సంఘాల నాయకుల శనివారం రాత్రి ముందస్తుగా అరెస్టు చేసి వారిని వరంగల్ రూరల్ జిల్లాలోని మడికొండ పోలీస్ శిక్షణ కేంద్రానికి తరలించారు. అరెస్ట్ అయిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు బూడిది గోపి, సాదం రమేష్, జోగు ప్రకాష్, టిఆర్ఎస్ నాయకులు ఉల్లెంగల సందీప్, ముస్త్యాల దయాకర్, ముష్పట్ల విజయ్, కొర్రా రాజేంద్రనాయక్, ఇరుగు యాకన్న వారాల రమేష్, బసవగాని శ్రీనివాస్, బీజేపీ నాయకులు సానబోయిన మైపాల్ చింతకింది సంతోష్, ఏబీవీపీ నాయకులు తోట రుత్విక్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ మహమ్మద్ యూనిస్, ఆటో యూనియన్ నాయకులు నల్ల మల్లయ్య, ఎడ్ల ఎల్లయ్య వీఆర్ఏ సంఘం అధ్యక్షులు ఎడ్ల మహిపాల్ తదితరులు ఉన్నారు. ఈసందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి మాట్లాడుతూ అభివృద్ధిని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్షాలను చూసి భయపడవలసిన అవసరం ఏముందన్నారు. అప్రజాస్వామికంగా ప్రతిపక్షాలను అరెస్టు చేయడం సరైందికాదన్నారు.

నేటి ప్రజావాణి రద్దు: కలెక్టర్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

ప్రతి సోమవారం జిల్లా, మండల స్థాయిలో జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 17న రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అడ్మినిస్ట్రేషన్ గ్రౌండ్స్‌లో భాగంగా రద్దు చేసినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు ఈవిషయాన్ని గమనించాలని కలెక్టర్ కోరారు.

ప్రతిపక్షంలో అభివృద్ధి జరగదనే రేవంత్ పిలుపుతో కాంగ్రెస్‌లో చేరా







- ఎమ్మెల్యే కడియం శ్రీహరి
- దేవాదుల ఫేజ్-3తో 80వేల ఎకరాలకు సాగునీరు
- వరంగల్ అంటేనే సీఎంకు ప్రత్యేక అభిమానం
- ఎంపీ డాక్టర్ కడియం కావ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అందరి ఆదరాభిమానాలతో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యానని, అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని, ప్రజలు నమ్మి ఓటేస్తే, ఎమ్మెల్యేగా గెలిచానని, గెలిచిన అనంతరం ప్రతిపక్షంలో కూర్చోవలసి వచ్చిందని, ప్రతిపక్షంలోనే ఉంటే స్టేషన్ ఘన్‌పూర్ ఆగమైతదని, అభివృద్ధి జరగదని, ప్రభుత్వ సహకారం లేకుండా ఏ అభివృద్ధి జరగదని మదన పడుతున్న సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి మీఅనుభవం అవసరమని పార్టీలో చేరాలనే పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీలో చేరానని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో శివునిపల్లి శివారులో ఏర్పాటు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగ సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలు మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, నియో జకవర్గ అభివృద్ధి పైన అత్యంత ఆదరాభిమానాలు చూపిస్తూ రూ.800కోట్ల పైచిలుకు అభివృద్ధి పనులకు మంజూరి ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సీఎం సభలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ సీఎంతో ఉన్నటువంటి స్నేహం, సాన్నిహిత్యం, నమ్మకంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఏడాది తిరగకముందే నియోజకవర్గానికి సంబంధించి అభివృద్ధిగా ప్రతి ఒక్క కార్యక్రమానికి మంజూరు ఇచ్చిన అత్యంత సహృదయుడు, గొప్పనాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని కొనియాడారు. నేడు శంకుస్థాపనలు చేసుకున్న అన్ని పనులకు పరిపాలన అనుమతులు వచ్చాయని, పనులు ప్రాంభించుకుందామన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసుకుందామమన్నారు. ఈప్రాంతంలో షెడ్యూల్ కులాలు, తెగలు, బలహీన వర్గాలు ఎక్కువగా ఉన్నారని ఇందిరమ్మ ఇండ్లు 3500 వచ్చాయని అదనంగా సీఎం స్టేట్ రిజర్వు కోటా నుంచి అదనంగా మరికొన్ని ఇందిర ఇండ్లను ఇప్పించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. చాగల్లు, శివునిపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ కలుపుకొని మున్సిపాలిటీగా ఏర్పరుచుకున్న సందర్భంగా నిధులు కేటాయించాలని కోరారు. 15 సంవత్సరాలుగా ఏఅభివృద్ధి జరగలేదని, ఇక్కడి రాజకీయమంతా అవినీతి, అక్రమాలు పదవులు, పనులు, పథకాలు అమ్ముకోవడం తాగి, తూలడమే తప్ప ఒరిగిందేమీ లేదన్నారు. గ్రామాలకు సీసీ రోడ్లు, డ్రెయినేజీ పనులకు నిధులు ఇవ్వాలని కోరారు. వర్ధన్నపేట పాలకుర్తి, తుంగతుర్తి, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గాలకు సంబంధించి దేవాదుల ఎత్తిపోతల పథకం ప్రాంచైజ్ 6, ఫేజ్-3 ద్వారా 80వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో, కాంట్రాక్టర్లు పనులు వదిలి వెళ్ళిపోయారన్నారు. రివైజ్డ్ ఎస్టిమేషన్ తెప్పించుకొని సమస్య పరిష్కరిస్తే నాలుగు నియోజకవర్గాల్లో 80వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. నూతనంగా ఏర్పడిన చిల్పూర్, వేలేరు మండలాలలో ప్రజా సౌలభ్యమైన పరిపాలన భవనాలు లేవని త్వరితగతిన ఏర్పాటు చేయాలని కోరారు. సీఎం పట్ల నమ్మకం, విశ్వాసం ఉందని ఆశాభావం వ్యక్తంచేశారు. తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా సీఎం రేవంత్‌రెడ్డి పనిచేస్తున్నారని, వ్యక్తిగత దూషణలు, రాజకీయంగా ఎన్ని విమర్శలు ఎదురైనా, ఎన్ని అడ్డంకులు వచ్చినా టెస్ట్ మ్యాచ్ పోయిందని వన్డే మ్యాచ్‌లు పోయాయని ప్రస్తుతం టి20 ఆడుతున్నారని వ్యాఖ్యానించారు. శాసనమండలిలో కబడ్డీ చెడుగుడు ఎలా ఆడారో రాష్ట్ర ప్రజలు గమనించారని తెలిపారు. తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా పేద ప్రజల అభివృద్ధే లక్ష్యంగా, తెలంగాణ మోడల్ దేశవ్యాప్తంగా ఉండాలనే ఆత్మనిబ్బరంతో సీఎం రేవంత్‌రెడ్డికి అండగా ఉండాలని తెలిపారు. ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఎదుర్కొని ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నేను స్వాగతం పలికారు. 2029లో రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని ఆకాంక్ష బలంగా ఉందని పేర్కొన్నారు. ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో చేసిన విధంగా కులగణన మాటను నిలబెట్టడానికి రాష్ట్రంలో సాహసోపేతంగా బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు అనుగుణంగా అసెంబ్లీలో తీర్మానం చేసి, కేంద్రానికి తీర్మానం పంపించిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డికి దక్కుతుందన్నారు. 22 లక్షల మంది రైతులకు, రూ.21వేల కోట్లతో రైతు రుణమాఫీ లబ్ధి చేకూర్చిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. బూటకపు గుజరాత్ మోడల్ కాకుండా, తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికి రోల్‌మోడల్ గా చూపించాలని ప్రజాపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ప్రజల్లో చిరస్థాయిగా ఉంటుందన్నారు. రాష్ట్రంలో అన్ని రంగాలను అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సీఎంకు దక్కుతుందన్నారు. మహిళలకు అనేక సంక్షేమ పథకాల అందిస్తూనే ఇందిరా మహిళా శక్తి అందిస్తూ మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాపై సీఎం రేవంత్‌రెడ్డికి ప్రత్యేక అభిమానమని మామునూర్ ఎయిర్‌పోర్ట్ విషయంలో కేంద్రంతో పోరాడి సాధించారన్నారు. కాజీపేట డివిజన్‌కు తోడ్పాటునందించాలని కోరారు. వరంగల్ అభివృద్ధికి ప్రత్యేకంగా అన్ని విధాల సీఎం సహకరిస్తున్నారని, స్టేషన్ ఘనపూర్ అభివృద్ధిలో కడియం మార్క్ కనిపిస్తుందని వివరించారు. సంవత్సరకాలంలో సీఎం తోడ్పాటుతో రూ.800 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం సంతోషదాయకమన్నారు. ఈకార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు, శాసన, శాసనమండలి సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్లు, జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

'సీఎం రేవంత్' పర్యటన విజయవంతం











- అడుగడుగునా స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు
- బహిరంగ సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన జనం
- అట్టహాసంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- సభ విజయవంతంపై ఎమ్మెల్యే కడియం సంతృప్తి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్/జనగామ/జఫర్‌గడ్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్టేషన్‌ఘన్‌పూర్ పర్యటన ఆదివారం విజయవంతమైంది. నియోజక వర్గ కేంద్రంలోని శివునిపల్లి శివారు, పాలకుర్తి రోడ్డులోని మైదానంలో 2గంటల 19కి సీఎం పర్యటన కొనసాగింది. మధ్యాహ్నం సభాస్థలి ప్రాంగణం వెనుకాల 1:38గంటలకు హెలిప్యాడ్ స్థలానికి అక్కడ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాసనసభ్యులు కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖా మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఇన్‌ఛార్జ్ మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ (రెవెన్యూ), ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. తదుపరి సీఎం రేవంత్ రెడ్డి వారితో కలిసి ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను సందర్శించారు. ఆయా స్వయం సహాయక సంఘాల మహిళలు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు. డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్స్ టైల్స్, ఆహార ఉత్పత్తుల స్టాళ్లు, విజయ డెయిరీ స్టాల్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉద్యాన వన శాఖల స్టాళ్లను సందర్శించి ముడి సరుకుల సేకరణ, తయారీ, క్రయవిక్రయాల అంశాల వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ సీడ్స్, ఉద్యాన, పట్టు పరిశ్రమ స్టాల్స్, ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డితోపాటుగా అధికారులను తదితర ఉత్పత్తులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. సీఎం ప్రసంగం సుమారు 30నిమిషాలకు పైగా సాగింది. స్టేషన్‌ఘన్‌పూర్‌కు వరాల జల్లు కురిపించి, ఈప్రాంతానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఎండను సైతం లెక్కచేయకుండా సాగిన జనప్రభంజనంలో ఎన్నడూ లేనివిధంగా సీఎం సభ విజయవంతానికి అందరూ సహకరించారు. 14శాఖల్లో 25పనులకు గానూ శంకుస్థాపనలు సీఎం చేతులమీదుగా శ్రీకారం చుట్టారు. వేలాదిమంది జనసమీకరణకు ఏర్పాట్లకు పకడ్బందీగా అధికారులు, పార్టీ శ్రేణులు పనిచేశారు. అందరూ కలిసికట్టుగా సభను విజయవంతం చేశారు. భారీగా ప్రజలు తరలిరావడంతో సభా ప్రాంగణం కిటకిటలాడింది. మొత్తంగా సీఎం సభ విజయవంతం కావడం పట్ల ఎమ్మెల్యే కడియం శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు.

అట్టహాసంగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

జిల్లాలోని ఘన్‌పూర్ (స్టేషన్) నియోజకవర్గంలో రూ.630.27 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన.. ప్రగతి బాట బహిరంగ సభలో రూ. 630.27 కోట్ల విలువైన వివిధ అభివృ ద్ధి పనుల శిలాఫలకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపనలు చేశారు. ఘనపూర్(స్టేషన్)లో పలు అభివృద్ధి పనులకు గాను రాష్ట్ర ప్రభుత్వం రూ.630.27 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఇందులో భాగంగానే విద్యా శాఖకు సంబంధించి జఫర్‌గడ్ మండలం, కోనాయచలం గ్రామంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయానికి, అలాగే నియోజకవర్గ కేంద్రంలో రూ. 5.5 కోట్లతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు, ఆరోగ్య శాఖకు సంబంధించి నియోజకవర్గ పరిధిలో రూ.45.5 కోట్లతో 100 పడకల ఆస్పత్రి భవనానికి, ఆర్అండ్‌బీ శాఖకు సంబంధించి నియోజకవర్గ కేంద్రంలో రూ.26 కోట్లతో సమీకృత డివిజనల్ కార్యాలయాల సముదాయానికి, నీటి పారుదల శాఖకు సంబంధించి రూ.148.76 కోట్లతో జేసీఆర్డీఎల్ఐఎస్ ఫేస్ -2 కింద ఆర్ఎస్ ఘనపూర్ మెయిన్ కెనాల్ సీసీ లైనింగ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నియోజకవర్గంలోని ప్రజాపాలన గ్రామసభ మోడల్ గ్రామాల్లో రూ.25.6కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి, పీఆర్ శాఖ ఆధ్వర్యంలో సీసీ రోడ్ల కోసం రూ.38.5 కోట్లు, విద్యుత్ శాఖకు సంబంధించి రూ.కోటితో నియోజకవర్గ పరిధిలో టీజీఎస్పీడీసీఎల్ డివిజనల్ కార్యాలయానికి, అలాగే రూ.2.26 కోట్లతో రఘునాథపల్లి మండలం, కుర్చపల్లి గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ.2.29 కోట్లతో జఫర్‌గడ్ మండలం, సాగరం గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ. 2.5 కోట్లతో చిల్పూర్ మండలం, కొండాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ.2.48 కోట్లతో రఘునాథపల్లి మండలం, ఫతేషాపూర్ గ్రామంలో 33/11 కేవీ ఉప కేంద్రం, రూ.1.48 కోట్లతో ధర్మసాగర్‌లో రాయగూడెం ఉప కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. గిరిజన సంక్షేమ శాఖకు సంబంధించి రూ. 23.89 కోట్లతో బంజారా భవన్, బీటీ రోడ్ల నిర్మాణం, కుడా కింద రూ. 1.76 కోట్లతో పెద్దపెండ్యాల గ్రామంలో రోడ్ల విస్తరణ పనులు, అదే విధంగా రూ.2.10 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బస్సులు, ఉద్యాన వన శాఖకు సంబంధించి ఆయిల్ సీడ్ కలెక్షన్ సెంటర్ కోసం రూ.0.65 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టనున్న పనులకు ముఖ్యమంత్రి మంత్రులు, ఎంపీలు, శాసన సభ్యులతో కలసి వర్చువల్ ద్వారా శంకుస్థాపనలు చేశారు.

ఇందిరా మహిళా శక్తి స్టాళ్ల సందర్శన

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని శివునిపల్లి సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి స్టాళ్లను సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. ఆయా స్వయం సహాయక సంఘాల మహిళలు చేసిన వివిధ ఉత్పత్తులను పరిశీలించి అభినందించారు డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెంబర్తి హస్తకళలు, సిలికాన్ కాటన్ టెక్స్‌టైల్స్ ఆహార ఉత్పత్తుల స్టాళ్లు, అలాగే విజయ డెయిరీ వారి స్టాల్, జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ, జిల్లా ఉద్యాన వన శాఖల స్టాళ్లను సందర్శించి ముడి సరుకుల సేకరణ, తయారీ, క్రయవిక్రయాల అంశాల వివరాలను మహిళలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 7 మండలాలకు రూ.2.10 కోట్లతో మంజూరైన 7ఇందిరా మహిళా శక్తి బస్సులను ప్రారంభించి వాటిని బచ్చన్నపేట మండలం, రచన మహిళా మండల సమాఖ్య, దేవరుప్పుల మండలం, చందన మహిళా మండల సమాఖ్య, ఘనపూర్(స్టేషన్) మండలం స్వర్ణవిజయం మహిళా మండల సమాఖ్య, జనగామ మండలం, దివ్య జ్యోతి మహిళా మండల సమాఖ్య, లింగాల ఘనపురం మండలం శుభాంజలి మహిళా మండల సమాఖ్య, చిల్పూర్ మండలం, భారతి మహిళా మండల సమాఖ్య, నర్మెట్ట మండలం, ఉషశ్రీ మహిళా మండల సమాఖ్యలకు ఈ బస్సులను అప్పగించారు. ఈకార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఇన్‌ఛార్జ్ మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-జఫర్‌గడ్



మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2001-2002 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకున్నారు. గురువులను శాలువాలతో సత్కరించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన 2001- 2002 పూర్వీకులు ఆత్మీయ సమ్మేళనంలో విద్యార్థులంతా కలిసి పాఠశాలకు రూ. లక్ష యాభై వేలతో కళా ప్రాంగణంలో నిర్మించి ఇవ్వడం జరిగింది. . పూర్వ విద్యార్థి ఏడు దొడ్ల శ్రీధర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో రూ.50 వేల విలువ గల డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహాన్ని పాఠశాలకు అందజేశారు. ఈకార్యక్రమంలో గురువులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సభకు బయలుదేరిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలం నెల్లుట్ల గ్రామంలో కుందారం క్రాస్ వద్ద ఆదివారంస్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగే సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన, ప్రజా పాలన భారీ బహిరంగ సభ సందర్భంగా ఆదివారం మండలం మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి మండల పార్టీ నేతలతో కలిసి తరలివెళ్లారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు దారం అశోక్ జీడికల్ దేవస్థానం చైర్మన్ మూర్తి, మార్కెట్ డైరెక్టర్ మోహన్ శ్రీలత రెడ్డి, జిల్లా నాయకులు దీలిప్‌రెడ్డి, బిట్ల బాబు, అంజనేయులు పాల్గొన్నారు.

ప్రజాపాలన-ప్రగతి బాట విజయవంతం

- అధికారులను అభినందించిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఆదివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేతుల మీదుగా వివిధ అభివృద్ధి పథకాల శంకుస్థాపనలకు ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లిలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన-ప్రగతి బాట కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు అధికారులందరిని జిల్లా కలెక్టర్ అభినదించారు. వివిధ శాఖలకు చెందిన అధికారులు గత వారం రోజులుగా నిర్విరామంగా విశేష కృషి చేశారని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. అందరి సమన్వయ కృషి వల్లనే ఈకార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేయడం జరిగిందని కలెక్టర్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో భాగస్వామ్యమైన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు అని ఆయన తెలిపారు.

5
నవతెలంగాణ
మహబూబాబాద్
సోమవారం | మార్చి 17, 2025 | www.navatelangana.com

విద్యుదాఘాతంతో యువకుడు మృతి



నవతెలంగాణ-పెద్దవంగర:

విద్యుదాఘాతానికి గురై ఓ యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం పెద్దవంగర గ్రామానికి చెందిన శ్రీరాం సోమన్న (25) బార్బర్ వృత్తిని కొనసాగిస్తూ, తల్లిదండ్రులతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం తెల్లవారుజామున కాళ్ళు చేతులు కడుక్కుని ఇంటి ముందున్న రేకులషెడ్ ఏర్పాటు చేసిన ఇనుప తీగపై ఉన్న షార్ట్‌ను తీసుకుంటున్న క్రమంలో విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి అన్న యాకాంబ్రం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు.

పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-తొర్రూర్

పట్టణ కేంద్రం లోని పద్మశాలి బజార్‌లో ఆదివారం పద్మశాలి చేనేత సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. గౌరవ అధ్యక్షుడిగా పట్టణ కేంద్రానికి చెందిన రేగొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షుడిగా మోతె విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా పెండెం వెంకన్న, కోశాధికారిగా మోతె శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పద్మశాలి కులస్తులకు ప్రభుత్వం నుండి రావలసిన అన్ని సంక్షేమ పథకాలు అందజేసే విధంగా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో పెండెమ్ రమేష్, పెండెం పెద్ద ఉప్పలయ్య, జంజిరాల నాగరాజు, జిల్ల అశోక్, సదాశివుడు, పెండెం చిన్న ఉప్పలయ్య, కొండబత్తుల శ్రీనివాస్, జంజిరాల శ్రీనివాస్, తాటి జగదీష్, చంద రాజు, వెలిగేటి నాగేందర్, మోతె సురేష్, తాటి నాగరాజు, మోతె లక్ష్మణ్, మార్గం ఉపేందర్, మోతె సోమన్న, జంజిరాల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.



సీఎం సహాయ నిధి పేదలకు వరం

- ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర:

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేద ప్రజలకు వరమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. తొర్రూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం మండల పరిధికి చెందిన 20 మందికి 6.88 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఆర్థిక స్తోమత లేక అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సీఎం రిలీఫ‌ఫండ్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రజలకు సకాలంలో సీఎం రిలీఫ్‌ఫండ్, ఎల్‌వోసీల పత్రాలను అందజేసి మెరుగైన వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్యానాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ గంజి విజయ్‌పాల్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ముత్యాల పూర్ణచందర్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్, బండారి వెంకన్న, సోమాచారి, ముత్తినేని సోమన్న, కన్నె సంతోష్, రమేష్, సుధాకర్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ప్రత్యేక ప్రాధాన్యత..





- 16 నెలల్లో ప్రజారంజక పాలన
- విప్, డోర్నకల్ ఎమ్మెల్యే, డాక్టర్ చంద్రునాయక్
- కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ..

నవతెలంగాణ-మరిపెడ

పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బూటకపు వాగ్దానాలతో తెలంగాణా ప్రజానీకం మోసపోయిందని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకే తెలంగాణ పునర్నిర్మాణం జరుగుతుందని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే, డాక్టర్ జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని అర్హులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారులకు స్థానిక ఆడిటోరియంలో ఆదివారం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయి ఉన్నా ప్రజలకు తూచ తప్పకుండా సంక్షేమాలు అందిస్తున్నామన్నారు. గడచిన 16నెలల్లో మహిళలకు ఉచిత బస్సు, ఉచిత కరెంటు, రూ.500 సిలిండర్ సబ్సిడి, రైతులకు రుణ మాఫీ, రైతు భరోసా వంటి ప్రజారంజక సంక్షేమాలు అందిస్తూ ప్రజల్లో కాంగ్రెస్ మంచి పేరు గాంచిందన్నారు. అందులో భాగంగానే నిరుపేదలకు మరిపెడ మండలంలో మంజూరైన 52 కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకా తొలి ఏడాదిలో యువత భవిత కోసం 52వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అబద్దాల ప్రభుత్వమని, పదేళ్లపాటు తెలంగాణ ప్రజానీకాన్ని మోసం చేసిన పార్టీ బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అందులో భాగంగానే వడ్డీలేని డ్వాక్రా రుణాలు, సోలర్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చేయూత ఇలా మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం కల్పిస్తోందన్నారు.

● మున్సిపాలిటీ పన్ను కట్టాల్సిందే..!

నూతనంగా ఏర్పడిన మరిపెడ మున్సిపాలిటీలో కొంత మందికి పాత గ్రామ పంచాయతీ బిల్లు వేస్తున్నారని, కొంత మందికి మాత్రం కమర్షయల్ ట్యాక్స్ నూతన పద్ధతిలో అధికంగా వస్తోందన్నారు. మునిసిపాలిటీలో నివాసం ఉంటున్న ప్రజలు తప్పని సరిగా ట్యాక్స్ చెల్లించాలని మునిసిపల్ కమిషనర్‌కు సూచించారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, కాంగ్రెస్ నాయకులు వీసారపు శ్రీపాల్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, నాయకులు కొంపెల్లి సురేందర్‌రెడ్డి, గంధసిరి భిక్షపతి, అలువాల ఉపేందర్, అఫ్సర్, రవి కాంత్, పరశురాములు(లెజెండ్), గుండాగాని వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

● ముదిరాజ్‌ల సమస్యలు పరిష్కరించాలి

ముదిరాజ్ మహా సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు చల్ల సహదేవ ఆధ్వర్యంలో సమస్యలు పరిష్కరించాలని, చేప పిల్లల పంపిణీకి బదులు నగదు అందజేయాలని ఎమ్మెల్యే, విప్ రామచంద్రునాయక్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు నీలం దుర్గేష్ ముదిరాజ్, జిల్లా అధ్యక్షులు చిల్లా సహాదేవ్, జిల్లా కార్యదర్శులు మారబోయిన రాం భద్రం, పంజా వెంకన్న, పిట్టల ధనుంజయ్, ఎదరబోయిన సూరయ్య, మండల అధ్యక్షులు బయ్యా ఉపేందర్, లింగాల పిచ్చయ్య, గంగారబోయిన శ్రీనివాస్, మారబోయిన లక్ష్మినారాయణ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి పెద్దపీట వేయాలి



- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మార్చి 19న ప్రవేశ పెట్టబోయే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 15 శాతానికి తగ్గకుండా నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే. యాకూబ్ అన్నారు. ఆదివారం ముఖ్య కార్యకర్తల సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన ఉచిత విద్య అందుతుందని అందరూ భావించారు. కాని గత పదేళ్ల కాలంలో సగటున 6.6 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యానికి గురి చేశారన్నారు. 2024-25 బడ్జెట్‌లోవిద్యకు 7.3 శాతం నిధులు కేటాయించారు. గత పదేళ్ల కాలంలో కేవలం మూడు నుంచి నాలుగు లక్షల మంది విద్యార్థులు విద్యను అభ్యసించే గురుకులాలను ప్రోత్సహించి, సుమారు 60 లక్షల మంది చదివే ప్రభుత్వ పాఠశాలను నిర్లక్ష్యం చేయడం, మౌళిక సదుపాయాల కొరత, టీచర్ల కొరత, పర్యవేక్షణ లోపం, సత్ఫలితాలు ఇవ్వని పథకాల అమలు, విద్యా రంగానికి సరిపోయే బడ్జెట్ కేటాయించకపోవడం వలన తల్లిదండ్రులు ప్రైవేటు వైపుకు మొగ్గు చూపారన్నారు.. రాష్ట్రంలోని 60 లక్షల మంది పిల్లలకు విద్యను అందించే సామర్థ్యం గురుకులాలకు లేదన్నారు. గురుకులాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను కూడా బలోపేతం చేయాలన్నారు. దేశంలోని ఢిల్లీ రాష్ట్రంలో 21.1 శాతం, కర్ణాటకలో 11 శాతం, ఆంధ్రప్రదేశ్ లో 12.6 శాతం, కేరళలో 14 శాతం, తమిళనాడులో 14.1 శాతం వారి రాష్ట్ర బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయిస్తూ ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధికి, ప్రభుత్వ విద్యా రంగా పరిరక్షణకు పాటుపడుతున్నాయన్నారు. ఈరాష్ట్రాలతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగా కేటాయింపులు చాలా తక్కువ అని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో విద్యకు కేటాయించిన సగటు బడ్జెట్ 14.7 శాతం. ఈకేటాయింపులో సగం మాత్రమే మన రాష్ట్రం కేటాయిసుందని, ఎంత మాత్రం సరిపోదని, ఈ ప్రభుత్వం వచ్చాక టీచర్ల కొరత, పర్యవేక్షణ అధికారుల కొరత, మౌళిక సదుపాయాల కల్పన కొంతమేర పరిష్కరించినప్పటికీ, ప్రభుత్వ విద్య పట్ల సన్నగిల్లిన విశ్వాసాన్ని తల్లిదండ్రులలో పెంచడానికి రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి తల్లిదండ్రులు కోరుకుంటున్న నాణ్యమైన విద్య అందించుటకు రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీసం 15 శాతం నిధులు కేటాయించి రాష్ట్రంలో విద్యా సంక్షోభం నుండి బయటపడేసి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా కార్యదర్శి పి.మంజుల, ఎం.ప్రవీణ్ కుమార్, ఎస్.శైలజ, ఆర్.సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా ప్రభుత్వం

- ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి
- సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-తొర్రూర్

తొర్రూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో తొర్రూరు, రాయపర్తి, పెద్దవంగర మండలాలకు చెందిన 104 మంది లబ్ధిదారులకు మొత్తం రూ. 33,93,000 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థికసాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హత కలిగిన ప్రతిఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లబ్ధిదారులు ఈసందర్భంగా ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ వివిధ మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, యువజన నాయకులు, మహిళ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఇసుక సమస్యను వెంటనే పరిష్కరించాలి

- 20న జరిగే కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి
- సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం పిలుపు



నవతెలంగాణ-మహబూబాబాద్

జిల్లాలో ఇసుక సమస్యలు వెంటనే పరిష్కరించాలని, ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని, వెల్ఫేర్ బోర్డులో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ మార్చి 20వ తేదీన జరుగు కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సీఐటీయూ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నెహ్రూ సెంటర్‌లోని భవనిర్మాణ కార్మికుల అడ్డాలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, కుమ్మరి కుంట్ల నాగన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బానోత్ శంకర్‌లు మాట్లాడుతూ జిల్లాలో ఇసుక సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీని రూపొందించే క్రమంలో ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారికి ఇసుకను ఉచితంగా సరఫరా చేస్తామని ప్రకటన చేసిందని, అలా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా ఇల్లు నిర్మించుకునే ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా సరఫరా చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇసుక పాలసీ ప్రకటించిన తర్వాత ఇసుక దొరకడం ఇబ్బందిగా మారిందని గతంలో టన్ను వెయ్యి రూపాయలకు దొరికేది నేడు రూ.2వేలు పెట్టినాదొరకడం లేదని, దీంతో నిర్మాణ పనులు పూర్తిగా నిలిచిపోయాయని వారు తెలిపారు. కార్మికులు పనులు దొరకకా పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఈసమస్య పరిష్కారం కోసం ఈనెల 20న జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికులను సమీకరించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించనున్నట్లు వారు ప్రకటించారు. వెల్ఫేర్ బోర్డు ఆన్‌లైన్ అప్‌డేట్ పేరుతో గత 6 నెలల నుండి నిలిపివేశారని, దాంతోపేర్లు నమోదు చేసుకోవడానికి, రెన్యూవల్, క్లెయిమ్ కోసం కార్మికులు ఇబ్బంది పడుతున్నారని కావున వెంటనే బోర్డు ఆన్‌లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. ప్రమాద మరణానికి రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.ఐదు లక్షలు, దహన సంస్కారాల ఖర్చు, ప్రసూతి, పెళ్లికానుకలను రూ.లక్షకు పెంచాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈకార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు గారే కోటేశ్వర్‌రావు, సీఐటీయూ పట్టణ కన్వీనర్ కుమ్మరిగుంట్ల నాగన్న, సర్వన్, వెంకన్న, భూక్యా రాము, భూక్య బిచ్యా తదితరులు పాల్గొన్నారు.



బీటీరోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి

నవతెలంగాణ-బయ్యారం:

మండలంలోని చోక్లాతండా నుండి వెంకట్రాంపురం మీదుగా బయ్యారం మండల కేంద్రానికి వెళ్లే బీటీ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే చేపట్టాలని కాంగ్రెస్ నాయకులు బానోతు సుధాకర్‌నాయక్ డిమాండ్ చేశారు. ఆదివారం వాహనదారులు, ప్రయాణికులతో కలిసి ఆయన మాట్లాడుతూ బీటీ రోడ్డు మంజూరై పనులు ప్రారంభించి సుమారుగా ఐదు నెలలు కావస్తున్నా, నేటి వరకు రోడ్డుకు ఇరువైపుల మట్టి పనులు అరకొరగా చేసి, రోల్ రింగ్ పనులు కూడా చేయకుండానే రోడ్డుపై ఉన్న బీటీని తొలగించి నందున రోడ్డు పై దొడ్డు కంకర ఉండడం వలన ప్రజలు, వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అత్యవసర పరిస్థితి ఏర్పడితే పగలే వెళ్లలేని పరిస్థితి ఏర్పడితే, రాత్రి పూట అసలు వెళ్లే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఉన్న బీటీ రోడ్డును తొలగించి రెండు నెలలు కావస్తుందని, నేటికీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టకపోవడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సదరు కాంట్రాక్టర్ మాత్రం సాకులు చెబుతూ ఏమి పట్టనట్టు వ్యవహరిస్తున్నాడన్నారు. ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డా ప్రజా ప్రతినిధులు, అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారన్నారు. రోడ్డు అధ్వానంగా ఉండడం వలన గౌరిమల్ల, గౌరారం, లక్ష్మీనర్సింహా పురం, బాలాజీపేట, బాల్యతండా, వెంకట్రాంపురం గ్రామ పంచాయతీల ప్రజలు వాహనదారులు, బయ్యారం మండల కేంద్రానికి మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి నిత్యం అనేక పనుల మీద వెళ్తుంటారని, వాహనదారులకు బాటసారులు అనేక ఇబ్బందులు పడుతున్నారనానరు. ప్రమాదాలు కూడా జరుగుతున్నాయని, కావున ప్రభుత్వ అధికారులు జోక్యం చేసుకొని వెంటనే బీటీ రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

ఈనెల 20న ధర్నాను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-గార్ల:

వెల్ఫేర్ బోర్డులో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని తెలంగాణ బిల్డింగ్ అదర్‌కన్ స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) మండల అధ్యక్షులు జడ శ్రీను డిమాండ్ చేశారు. బిల్డింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఈ నెల 20 తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరగనున్న ధర్నా ను జయప్రదం చేయాలని, స్థానిక సుతారి కూలీ అడ్డా వద్ద ఆదివారం కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్ఫేర్ లో పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్స్‌కు బడ్జెట్‌ను విడుదల చేయాలని, రెన్యూవల్స్‌లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ మౌలానా, లల్లూ, సుతారి మేస్త్రిలు, కూలీలు పాల్గొన్నారు.



బోరింగ్ పంప్‌ను రిపేర్ చేయాలి

- నీటి సమస్య లేకుండా అధికారులు కృషి చేయాలి
- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపెల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

మంచినీటి బోరింగ్ పంపును రిపేరు చేసి వేసవికాలంలో నీటి సమస్య లేకుండా ప్రజలకు నీటిని తాగించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఆదివారం ఖాళీ బిందెలతో ఆ ప్రాంత వాసులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లికుదురు మండల కేంద్రంలో పాత కో-ఆపరేటివ్ బ్యాంకు ముందు ఉన్న బోరింగు దాని ద్వారా మంచినీటిని నెల్లికుదురు గ్రామ వాసులు ఎక్కువ మొత్తంలో తాగేవారని, అట్టి బోరింగ్ చెడిపోయి సంవత్సరం గడిచినా బోరింగ్ రిపేరు చేయకపోవడం వల్ల ఆ ప్రాంతంలో ఉన్న కాలనీ వాసులు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాబోయే ఎండాకాలంలో మంచినీటికి ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఇప్పటికే నీళ్లకు ఇబ్బంది పడుతున్నారని తక్షణమే ఈ బోరింగ్‌ను రిపేరు చేసి మంచినీటి అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా మండలంలో రిపేర్‌లో ఉన్న బోరింగులన్నింటిని కూడా మరమ్మతులు చేపట్టి మంచి నీటి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. లేనిఎడల మంచినీళ్ల సమస్యలు ఎక్కడెక్కడ ఉన్నాయో అక్కడ ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించి నీటి సమస్య లేకుండా చూడాలన్నారు. . ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) నెల్లికుదురు గ్రామ శాఖ కార్యదర్శి తోట యాకయ్య, శ్రీను, జహరబి సోని, అఫీజా అస్మా యశోద సుభద్ర, నందిని, ఎల్లమ్మ, శోభ మంగమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి, బోయలను ఎస్టీలలో కలపడం చట్ట విరుద్ధం

- తడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్



నవతెలంగాణ-కొత్తగూడ

ఇటీవల పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర మహబూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ తెలంగాణ రాష్ట్రం లో ఉన్న వాల్మీకి, బోయ కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చండని తన రాజకీయ లబ్ధి కోసం ఎస్టీల్లో కలపాలని ప్రకటన చేయడం విడ్డురంగ ఉందని.తడుందెబ్బ మండల అధ్యక్షుడు పూనెం సందీప్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఇటువంటి ఆలోచనలు మానుకోవాలని రాజకీయ నాయకులు తమ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఆదివాసీలను ఆగం చేస్తే భవిష్యత్తులో ఆదివాసీలు తిరుగుబాటు చేయక తప్పదని హెచ్చరించారు. ఆదివాసీలను కేవలం ఓటు హక్కు కొరకు మాత్రమే వాడుకుంటూ వారి హక్కులను, చట్టాలను రిజర్వేషన్లపై అన్ని రాజకీయ పార్టీలు మాట్లాడాలన్నారు. ఆదివాసీలను మోసం చేస్తే సహించేది లేదని ఆదివాసిలు మేల్కొని ఏజెన్సీలో రాజకీయ పార్టీలను బహిష్కరించే రోజులు తప్పక వస్తాయన్నారు.

రూ.60 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-గూడూరు

గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని రూ.60 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల్లో సీసీ రోడ్డు పనులను ఆదివారం ప్రారంభించారు. మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ చొరవతో ఆదేశానుసారం ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ స్కీం కింద గూడూరు గ్రామ పంచాయతీ పరిధిలోని డాక్టర్ ఏపూరి రవీందర్ రెడ్డి ఇంటి నుండి వ్యవసాయ శాఖ కార్యాలయం వరకు సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈకార్యక్రమంలో గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్, గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎంపీటీసీ సభ్యులు కత్తి స్వామి డాక్టర్ ఏపూరి రవీందర్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండీ.యాకుబ్ పాషా, మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ పెసరి శివ, మహమ్మద్ ఖాదీర్, గాదే సాగర్, మాజీ వార్డు సభ్యుడుహెచ్.శివ, గోపగాని యాదగిరి, మండల మల్లేశ్, పీసా కమిటీ ఉపాధ్యక్షులు ధరావత్ కిషన్ వాంకుడోత్ బాలు, వాంకుడోత్ చందు, వాంకుడోతు దేవేందర్, భాషబోయిన రవి, భైరబోయిన ఐలయ్య కొండ రమేష్, బండారి యుగంధర్, గొడుగు మునేష్, పెసరి నాగస్వామి, గళ్ళ చంటి, వెంకన్న, ప్రవీణ్, రమేష్, మహేందర్, హరి తదితరులు పాల్గొన్నారు.





సుంచు సంతోష్‌కు పరామర్శ.. ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-తొర్రూర్‌రూరల్

తల్లి, తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తొర్రూర్ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్‌ను కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు మాలోతు సునీత-రాజేందర్ దంపతులు అండగా నిలిచారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ తండ్రి సుంచు రాములు ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంతోష్ కు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈసందర్భంగా సునీతరాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సంతోష్ కుటుంబం చేసిన త్యాగం ఎంతో గొప్పదన్నారు. కుమారుని పార్టీకి అంకితం చేయడంలో తండ్రి రాములు పాత్ర ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం సేవలందిస్తున్న సంతోష్ కుటుంబానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. ఈకార్యక్రమంలో వెలికట్ట కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇన్‌ఛార్జ్ జలకం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ ధీకొండ యాకన్న, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్, బీసీ సెల్ అధ్యక్షుడు కొమ్ము శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంజీవ, బోజ్యా తండా గ్రామ అధ్యక్షుడు మాలోత్ శంకర్, నాయకులు బంధు వెంకన్న, మాలోత్ రవీందర్, కొమ్ము యాకన్న, మాలోతు బాబురావు, జాటోత్ రామ్‌లాల్, జాటోతు శ్రీను, బానోతు రామచంద్రు, నేతావత్ రాములు, బానోత్ తేజానాయక్, మాలోతు యాకునాయక్, మాలోతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను విమర్శించే అర్హత లక్ష్మణ్ బాబుకు లేదు : కాంగ్రెస్

నవతెలంగాణ-మంగపేట

అభివృద్ధిలో ములుగు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ముందు వరసలో నిలుపుతున్న సీతక్కను విమర్శించే హక్కు బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబుకు లేదని కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ కర్రి నాగేంద్రబాబు అన్నాడు. ఆదివారం ఆయన మండల కేంద్రంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రస్తుతం జిల్లాలోని మంగపేట మండలంలో రూ.10 కోట్లు, కన్నాయిగూడెంలో రూ.15కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఏటూరునాగారంలో రూ.6.5 కోట్లతో బస్సు డిపో మంజూరు చేయించిందని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాట్లు పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. ఏటూరునాగారం నుండి రామన్నగూడెం వరకు నూతన రోడ్డు నిర్మించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో లక్ష్మణ్ బాబు ప్రజల కష్టాల్లో ఏనాడు కనిపించలేదని అన్నారు. లక్ష్మణ్ బాబు చేయలేని అభివృద్ధిని సంక్షేమాన్ని చేస్తున్న సీతక్కపై ఓర్వలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డాడు. తక్షణం లక్ష్మణ్ బాబు సీతక్కపై చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని నాగేంద్రబాబు డిమాండ్ చేశారు.

దోపిడీ పాలనకు ప్రజాపాలనకు తేడా తెలుసుకోవాలి : ఎం నరేందర్

నవతెలంగాణ-మంగపేట



బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో జరిగిన పది సంవత్సరాల దొరల దోపిడీ పాలనకు ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా సంక్షేమ పాలనకు మధ్య తేడా తెలుసుకొని లక్ష్మణ్‌బాబు మాట్లాడాలని యూత్ కాంగ్రెస్ మండలశాఖ అధ్యక్షుడు మురుకుట్ల నరేందర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ భవన్‌లో జరిగిన యూత్ కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు సీతక్క పై అర్థ రహిత ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. జిల్లాలోని బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజల కోసం సీతక్క చేస్తున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేకనే కుట్రలు చేస్తున్నారని అన్నారు. రోడ్లు లేని గూడాలలోని గుడిసె గుడిసె కు తిరిగి ప్రజల కష్టాల్లో పాలుపంచుకున్న సీతక్కను విమర్శించే హక్కు ప్రజల కంచాలు లాక్కుని తినే బీఆర్ఎస్ నాయకులకు లేదని మండి పడ్డాడు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెప్పి అధికారంలో నుంచి దించిన ఇంకా దొరల అహంకారం తగ్గలేదని ఎద్దేవా చేశారు. పదేళ్ల పాలనలో ఏటూరునాగారం కేంద్రంగా ఇసుక దందాలు చేసి డబ్బుల మూటలు కట్టి కేసీఆర్ ఫామ్ హౌస్ కు తరలించిన లక్ష్మణ్‌బాబుకు సీతక్కను విమర్శించే హక్కు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. లక్ష్మణ్ బాబుకు అడ్డాగా ఉన్న ఏటూరునా గారంలోనే కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి చూపించిన ఘనత సీతక్కదే నని కొనియాడారు. ఇప్పటికైనా అర్థరహిత విమర్శలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి చెట్టుపల్లి ముకుందం,కాస్ప మూకుందం, గౌరవ అధ్యక్షులు జంగం భానుచందర్, ఉపాధ్యక్షుడు కుర్సం రమేష్,ఎడ్ల నరేష్,మద్దెల ప్రవీణ్, మల్యాల నరేష్, మెడిద సతీష్, రాజు, కాబ్బక లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ నిరాహార దీక్షకు గంగపుత్రుల సంఘం సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ చేస్తున్న నిరాహార దీక్షకు ఆదివారం గంగపుత్రుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గంగపుత్ర సంఘం మండల కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ మాదిగలకు రాష్ట్ర ప్రభుత్వం వర్గీకరణ చేసే వరకు ప్రభుత్వ నియామకాలు ఆపాలని అన్నారు. 30 సంవత్సరాలుగా చేస్తున్న ఉద్యమానికి ఫలితం దక్కేలా చూడాలని కోరారు. బీసీ సంఘం జిల్లా ఇన్చార్జి విజయగిరి సమయ్య కూడా మద్దతు తెలిపి మాట్లాడారు. మాదిగల న్యాయమైన డిమాండ్‌కు అండగా బీసీలు ఉంటారని అన్నారు. నియామకాలు నిలిపివేసి వర్గీకరణ సంపూర్ణంగా అమలయ్యేలా చూడాలని కోరారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ అయ్యేవరకు నియామకాలు ఆపాలని, మాదిగలకు రావాల్సిన 11శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని లేని కోరారు. లేదంటే రాష్ట్ర ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునే వరకు చూడొద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రుల సంఘం మండల అధ్యక్షులు నాగుల ధర్మయ్య, రాష్ట్ర కట్ల మురళి మండల యువసేన అధ్యక్షులు మంథని రవితేజ, టౌన్ ప్రెసిడెంట్ చింతకుంట్ల సదానందం, సీనియర్ నాయకులు వేమునూరి జక్కయ్య, చకినారపు చందు, లింగాల కోటయ్య, బెల్లంపల్లి జాషువా, కొలుగురి శ్రీకాంత్ .తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో చదవాలి

రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి

శ్రీపాద ట్రస్ట్ చైర్మన్‌బాబు

నవతెలంగాణ-మహదేవపూర్



విద్యార్థులు క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ప్రకాష్‌రెడ్డి, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ బాబు కోరారు. శనివారం రాత్రి మహదేవ్ మండల కేంద్రంలో రేసింగ్ స్టార్, చాలెంజర్స్ సూపర్ గ్రాడ్యు యేషన్ స్కూల్ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. కల్చరల్ ఫెస్ట్ -2025 కార్యక్రమం, రైజింగ్ స్టార్, చాలెంజర్స్ స్కూల్ గ్రాడ్యుయేషన్, స్కూల్ వార్షి కోత్సవ కార్యక్రమంను జ్యోతి ప్రజ్వలన చేసి వారు ప్రారం భించి మాట్లాడారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్ర మాలు వీక్షించి అభినందించారు. రేపటి తరానికి కావాలసిన పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని విద్యార్థులు సమాయత్తం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ మంజుల రెడ్డి, మాజీ ఎంపీపీ రాణిబాయ్‌రామారావు, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్, సహకార బ్యాంక్ చైర్మన్ తిరుపతిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు, యూత్ అధ్యక్షులు నగేష్ యాదవ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు రాజబాబు, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, యూత్ నాయకులు కటకం అశోక్, కోట సమ్మయ్య, మైనార్టీ నాయకులు ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

డీఏలు విడుదల చేసి పీఆర్‌సీ ప్రకటించాలి

నవతెలంగాణ-గణపురం





ఉపాధ్యాయ, ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ డీఏలు, పీఆర్‌సీ వెంటనే ప్రకటించాలని మరియు సిపిఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డీటీఎఫ్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పి రమణారెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో డీటీఎఫ్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి సీహెచ్ రాంబాబు ఆధ్వర్యంలో జడ్పీఎస్ఎస్ పాఠశాల ఆవరణలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మాదిరిగా ఇబ్బందులు పెట్టకుండా ప్రభుత్వం ఉపాధ్యాయులు, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలోనే ఇచ్చిన హామీలను అమలు చేయాలని, పాఠశాలల్లో ఉన్న అసౌకర్యాలను లేకుండా చూడాలన్నారు. డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ వీరన్న మాట్లాడుతూ జరుగబోయే 10వ తరగతి పరీక్షలు జరిగే సందర్భంగా విద్యార్థులకు, ఇన్విజిలేటర్‌లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

డీటీఎఫ్ మండల అధ్యక్షునిగా రాంబాబు

గణపురం మండల కేంద్రంలో డిటిఎఫ్ నూతన కమిటీని వీరన్న ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా చీరాల. రాంబాబు. ప్రధాన కార్యదర్శిగా ఆలోతు రాజు. ఉపాధ్యక్షులుగా పాసికంటి సురేందర్. ఆడపు చంద్రకళ. ముక్కెర. సుమలత. కార్యదర్శులుగా తిరుమల్ రెడ్డి. శివరాణి. సురేష్ బాబు. జువేరియ. జిల్లా కౌన్సిలర్స్ గా వెంకటేశ్వర జయ. లక్ష్మారెడ్డి. ఆడిట్ కన్వీనర్ గా సదానందం. సభ్యులుగా కండె సుస్మిత. గట్టు అనూష. లను ఎన్నుకున్నారు.

ఎన్నికల కోడ్ ముగిసినా... ముసుగు తీయరా ?

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినా కూడా నాయ కుల విగ్రహాలకు వేసిన ముసుగు తీయడంలో అధికా రులు పూర్తిగా విఫలమయ్యారని బీఆర్ఎస్ యూత్ అడ్వాలపల్లి గ్రామ అధ్యక్షుడు రాజు ఆదివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. మల్హర్‌రావు మండలం కొయ్యూర్ గ్రామంలోని ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన మాజీ ఎంపీపీ, స్వర్గీయ బెల్లంకొండ మల్హార్ రావు విగ్రహానికి ఎమ్మెల్సీ టీచర్, గ్రాడ్యుయెట్స్ ఎన్ని కల కోడ్ సందర్భంగా ముసుగు వేయగా, ఈ నెల 8వ తేదీతో ఎన్నికల కోడ్ ముగిసినా ఇంకా మల్హార్ రావు విగ్రహానికి ముసుగు తీయలేదన్నారు. దీంతో అధికారుల నిర్లక్షం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా విగ్రహానికి ముసుగు వెంటనే తీయాలని కోరారు.

కురుమ సంఘం జిల్లా అడహక్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని శ్రీ బీరప్ప గుడి ఆవరణలో ఆదివారం జిల్లా కురుమల ఆధ్వర్యంలో కురుమ సంఘం జిల్లా అడహక్ కమిటీని ఎన్నుకున్నారు. దయ్యాల కిరణ్, కోరే సుధాకర్, కోరే కుమారస్వామి, ఇండ్ల రవి, కంబాల రాజయ్య, బుర్రి కుమారస్వామి, మధిర కొమురయ్యతోపాటు మండల ఇంచార్జిగా భూపాల పల్లి అర్బన్ అమృత అశోక్, గణపురం మండలం బండారి నాగరాజు, అమృత శ్రీనివాస్, బండారి శంకర్, రేగొండ మండలం కడారి జనార్దన్, పైడిపెల్లి కృష్ణ, చిట్యాల మండలం దామెర సాంబయ్య, కంచు శ్రీకాంత్ కంచు కుమారస్వామి, మొగుళ్ళపల్లి మండలం గౌడ రవీందర్, రాస బిక్షపతి, ముదిగిరి రవి, టేకుమట్ల మండలం ఆరె రాజేందర్, కోరే చందు, భూపాలపల్లి రూరల్ గౌడ రవి, అన్న అశోక్ మహాముత్తారం మండలం ఆరే చేరాలు,ఉమ్మల్ల సంతోష్, కాటారం మండలం బండి రమేష్, సాన ప్రసాద్, గోరి కొత్తపల్లి మండలం కోరే ఆనందం,జిగురు అశోక్,ఆరే రాజేందర్‌ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నీల రమేష్,కంచు రాజేందర్, కేంచు లక్ష్మణ్,కడారి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

తహసీల్దార్ సత్యనారాయణస్వామి

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోనీ తహసీల్దార్ కార్యాలయంలో నేడు (సోమవారం) నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం నిర్వహిస్తున్న కార్యక్రమానికి మండలంలోని అన్ని శాఖల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు, రైతులు ఏమైనా సమస్యలు ఉంటే ప్రజావాణి కార్యక్రమంలో ఉదయం 10:30 గంటల నుం డి మధ్యాహ్నం 1గంటల వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు



అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి అవమాన పరిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ ప్రభు త్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రమైన తాడిచెర్లలో ఏర్పాటు చెసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడారు జగదీష్‌రెడ్డిని అసంబ్లీ నుంచి, ఎమ్మెల్యే సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేయాలని కోరారు. బీఆర్ఎస్‌కు దళితులంటే చిన్నచూపని, దళిత వర్గాలంటే ఎందుకంత కోపమని ప్రశ్నించారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ మండల అధ్యక్షుడు మంత్రి రాజా సమ్మయ్య,పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య, మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు అయిత రాజిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ వొన్న తిరుపతి రావు, కేశారపు చెంద్రయ్య, కుంట సది, దుర్గాప్రసాద్, బూడిద రాజ సమ్మయ్య, విశష్టువర్ధన్ రెడ్డి, మెరుగు రాజయ్య, తిర్రి సమ్మయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-గణపురం

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన వీఆర్ఏ బూర శంకర్ ఇటీవల మృతిచెందాడు. బాధిత కుటుంబ సభ్యులను ఆదివారం సొసైటీ మాజీ చైర్మెన్ కాల్వ రాంరెడ్డి, గాంధీనగర్ మాజీ సర్పంచ్ మారగని శ్రీనివాస్, పల్లెబోయిన రాజయ్య, దొంగరి శ్రీనివాస్ పరామర్శించి ఆర్థిక సాయం అందించారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం మార్చి 17, 2025
www.navatelangana.com

ఆరో రోజు కొనసాగిన రిలే నిరాహార దీక్ష

నవతెలంగాణ-వర్ధన్నపేట



వర్ధన్నపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద చేపట్టిన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం నాటికి ఆరో రోజుకు చేరుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిర్రు మహేందర్ హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి మాదిగలను నమ్మించి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఒకపక్క ఎస్సీ వర్గీకరణకు సానుకూలంగా ఉన్నామని చెబుతూ, మరోవైపు వర్గీకరణ లేకుండా ఉద్యోగ నియామకాలను చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మూడు గ్రూపులుగా కాకుండా నాలుగు గ్రూపులు (ఏబిసిడి)గా వర్గీకరణ చేసి జనాభా తమాషా ప్రకారం చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఎమ్మార్పీ ఎస్ వరంగల్ జిల్లా నాయకులు గోలి సుధాకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మరుపట్ల అంజయ్య మాదిగఎం.ఎస్.పి మండల అధ్యక్షులు ముత్యాల మల్లేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు చాడ కరుణాకర్ మాదిగ జనగామ చంద్రమౌళి మాదిగ చెన్నా రాజు మాదిగ అనిల్ మాదిగ తుమ్మల కుమార్ మాదిగ మేడ బాలస్వామి మాదిగ పాల్గొన్నారు.



విద్యార్థులకు కండ్లద్దాలు పంపిణీ

నవతెలంగాణ-నెక్కొండ

విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని చదువుపై దృష్టి పెట్టాలని ఆర్బిఎస్కే మొబైల్ హెల్త్ టీం వైద్యులు స్వర్ణలత, భవిత అన్నారు. మండలంలోని కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ఆదివారం ఆర్బిఎస్కే మొబైల్ టీం ఆధ్వర్యంలో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి పలువురు విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. విద్యార్థులు రాత్రి వేళలో ఎక్కువగా మొబైల్, టీవీలకు దూరంగా ఉండాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి రజిత, ఫార్మసిస్ట్ స్మిత, ఏఎన్ఎం జులేఖ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

.నూతన వధూవరులకు ఆశీర్వాదం

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలోని దేవీలాల్ తండా గ్రామ శివారు గుగులోతు వీరన్నతార కూతురు మధుప్రియ-నరేష్‌నాయక్ వివాహ మహోత్సవానికి ఆదివారం కాంగ్రెస్ పార్టీ పర్వతగిరి మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ రమేష్ నాయక్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్ లావుడియా శంకర్, అలాగే బానోత్ సుధాకర్, రమేష్, గుగులోతు శ్రీను పాల్గొన్నారు.

చిన్నారులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పర్వతగిరి

హసన్‌పర్తి మండల పరిధిలో ఎర్రగట్టుగుట్ట సాయిని గార్డెన్స్‌లో పర్వతగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజగోపాల్ కుమార్తె తన్మయి నూతన వస్త్ర పుష్పాలంకరణ, కుమారుడు రోనిత్‌రాజ్ ధోతీ ఫంక్షన్‌లో ఆదివారం వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

ఎర్రగట్టు గుట్ట జాతరలో అగ్నిప్రమాదం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ఎర్రగట్టు గుట్ట జాతర వద్ద ఆదివారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గుట్టపైన భక్తులు నూనె పోస్తుండగా అది కాస్త జారీ కిందకు పడిపోవడంతో షార్ట్ సర్క్యూట్ జరిగింది. సమాచారం అందుకున్న కేయూసీ పోలీసులు అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని కేయూ పోలీసుస్టేషన్ సీఐ రవికుమార్ తెలిపారు. మంటలను అదుపులోకి తీసుకువచ్చిన అగ్నిమాపక సిబ్బందిని స్థానికులు అభినందించారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఐనవోలు

పెరుమాండ్లగూడెం గ్రామంలో ఉన్నత ప్రాథమిక పాఠశాలలో 2000 నుండి 2007వరకు చదువుకున్న బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన ఘనంగా నిర్వహించారు. పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకొని విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు వారి భావాలను పంచుకున్నారు. గురువులను సన్మానించి జ్ఞాపకలను అందజేశారు.

విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్

- ప్రముఖ సైకాలజిస్ట్ రమాదేవి

నవతెలంగాణ-కాశిబుగ్గ

విద్యార్థుల చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని ప్రముఖ సైకాలజిస్ట్ రమాదేవి అన్నారు.ఆదివారం కాశిబుగ్గలోని స్టాండర్డ్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్ పార్టీకి రమాదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థి దశనుండే తల్లిదండ్రులను ఉపాధ్యాయులను పెద్దలను గౌరవించడం నేర్చుకోవాలన్నారు. విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకమని, ఈ దశలో విద్యార్థులు చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉన్నత లక్ష్యాలను రూపొందించుకొని, వాటిని సాధించుకోవాలన్నారు.



కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణాకర్ రాజు, వైస్ ప్రిన్సిపల్ రామ్‌చందర్‌రావు, ఉపాధ్యాయులు వేణుగోపాల్, రమేష్, రజిత, తదితరులు పాల్గొన్నారు.

గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంకుని ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నయీంనగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారం పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి కో-ఆపరేటివ్ బ్యాంక్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. గాయత్రి బ్యాంక్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యేను బ్యాంక్ అధికారులు శాలువాతో సత్క రించారు.ఈ కార్యక్రమంలో స్థానిక



కార్పొరేటర్ జక్కుల రజిత-వెంక టేశ్వర్లు, ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ ఎర్రబెల్లి తిరుమల్‌రావు, డీసీసీబీ బ్యాంక్ డైరెక్టర్ కోకిరాల హరిప్రసాద్, బ్యాంక్ చైర్మన్ ముత్యాల లక్ష్మణరెడ్డి, వైస్ చైర్మన్ మన్నే సౌజన్య, డైరెక్టర్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రూప్-2 ర్యాంకర్‌ను అభినందించిన రాజేష్ ఖన్నా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండకు చెందిన రాచకట్ల గమన్ గంగపుత్ర ఇటీవలే విడుదలైన గ్రూప్-2 రాత పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో 58వ ర్యాంకు బిసిఏ జోన్3లో మొదటి ర్యాంక్ సాధించారు. ఈ సందర్భంగా తెలంగాణ గంగపుత్ర సంఘం రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ గంగపుత్ర హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ టుంగుటూరి రాజేష్‌ఖన్నా గంగపుత్ర ఆదివారం రాచకట్ల గమన్‌గంగపుత్రను వారి స్వగృహంలో కలిసి పుష్పగుచ్ఛం



అందచేసి అభినందనలు తెలిపారు. అనంతరం టుంగుటూరి రాజేష్‌ఖన్నా మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాచకట్ల గమన్ గంగపుత్ర సివిల్స్ లక్ష్యంగా ఐఏఎస్ సాధించిచి గంగపుత్ర యువతకు స్ఫూర్తి ప్రదాతగా నిలవాలని అభిలాషించారు.

'వన్నాల' కుటుంబానికి మాజీ గవర్నర్ పరామర్శ

నవతెలంగాణ-వర్ధన్నపేట

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు సతీమణి ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు పరామర్శించారు. అటల్ బిహారి వాజపేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా వరంగల్ నగరానికి హాజరైన మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు సమావేశం అనంతరం మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు సతీమణి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వన్నాల వెంకటరమణ తల్లి, వన్నాల విజయలక్ష్మి ఇటీవల



అనారోగ్యంతో మృతి చెందగా విజయలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. కార్యక్రమంలో మాజీ మేయర్ డాక్టర్ రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీ సీతారాంనాయక్, హన్మకొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు కొలన్ సంతోష్‌రెడ్డి, కార్పొరేటర్ రావుల కిషన్, మాజీ జడ్పీ చైర్మన్ గజ్జెల శ్రీరాములు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ఎమ్మార్సీబీ చైర్మెన్‌కు ఎక్సలెన్స్ అవార్డు

నవతెలంగాణ-వర్ధన్నపేట

ఎమ్మార్సీబీ బ్రాంచ్ చైర్మన్ తక్కెలపల్లి సత్యనారాయణకు స్పందన ఎక్సలెన్స్ అవార్డు లభించింది. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామానికి చెందిన తక్కలపల్లి సత్యానారాయణ గత 25ఏండ్లుగా ఎంఆర్సిబి ద్వారా, నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని ప్రజలకి అందిస్తూ, పలువురి మన్ననలు పొందారు. వృద్ధాశ్రమాల ద్వారా అనాథలకు, వృద్ధులకు తనవంతు సహాయం చేస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో ఎంఆర్సిబి శాఖలు ఏర్పాటు చేసి వారికి జీవన ఉపాధి కల్పించారు. ఇన్ని రకాల సేవలకుగాను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా స్పందన ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో సినీనటుడు మురళీ మోహన్, చంద్రబోస్ పాల్గొన్నారు.

లైసెన్స్ సర్వేయర్లను కించపరచలేదు

అదనపు కలెక్టర్ సంధ్యారాణి

నవతెలంగాణ-వరంగల్

హనుమకొండ డిసిసిబి ఆడిటోరియంలో ఎల్ఆర్ఎస్‌పై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించిన విషయం తెలిసిందే.ఈ విషయమై 'నవతెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన సమావేశం నుంచి బయటికి వచ్చిన సర్వేయర్లు అనే కథనానికి అదనపు కలెక్టర్ సంధ్యారాణి స్పందించారు. ఎల్ఆర్ఎస్ పథకంలో లైసెన్స్ సర్వేయర్ల పాత్ర, వారిని ఉపయోగించుకోవడం వల్ల పథకం విజయవంతం అవుతుందని సమావేశమందు చెప్పడం అవాస్తవమని, ఉన్నత అధికారులు కూడా లైసెన్స్ సర్వేయర్లను కించపరుస్తూ మాట్లాడలేదని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి దళితులంటే చిన్నచూపే

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్

నవతెలంగాణ-పర్వతగిరి

బీఆర్ఎస్ పార్టీకి దళితుల పట్ల చిన్నచూపు చూడటం మొదటి నుండే అలవాటని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల అనిల్ విమర్శించారు.మండల కేంద్రంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి మొదటి ముఖ్యమంత్రిగా దళితుడినే చేస్తానని చెప్పిన కేసీఆర్, దళితుడిని ముఖ్యమంత్రి చేయకుండా వారిని ఫస్టు మోసం చేశారనేది వాస్తవం కాదా ? అని ప్రశ్నించారు. ఆనాటి స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను డిప్యూటీ సీఎంగా చేసి, కొద్ది రోజులలోనే ఆయన మీద ఏదో ఆరోపణలు వచ్చాయని తొలగించడాన్ని గుర్తుచేశారు. ప్రభుత్వానికి నాయకుడు ముఖ్యమంత్రి అయితే, సభకు అధిపతి స్పీకర్ అవుతారని అలాంటి స్పీకర్‌ను ఏక వచనంతో మాట్లాడిన జగదీష్‌రెడ్డి ని సభ నుండి సస్పెండ్ చేస్తే బిఆర్ఎస్ గగ్గోలు పెడుతుండటం వారి నీచ రాజకీయాలకు నిదర్శనమన్నారు.

నవ వధూవరులను 'లింగాల' ఆశీర్వాదం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కౌకొండ గ్రామంలో బీఆర్ఎస్ నాయకుడు, గోల్కొండ రవి-రాణి దంపతుల కుమారుడు గోల్కొండ నరేశ్-మానసల వివాహ వేడుకలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి మండల కన్వీనర్, బీఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి లింగాల తిరుపతి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తోగరు శ్రీనివాస్, ఎండీ శరీఫ్, గోల్కొండ చిరంజీవి, చిన్ని, గోల్కొండ లక్ష్మయ్య, బుర్ర రాజు, గరిజాల తిరుపతి, గోల్కొండ రమేష్ చౌళ్ల కృష్ణారావు, రాజు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధాశ్రమానికి కుట్టు మిషన్ వితరణ

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్

స్థానిక రుద్రమదేవి వృద్ధాశ్రమంలో లగిశెట్టి రాజేష్ వృద్ధుల అవసరార్థం కుట్టుమిషన్‌ను ఆదివారం బహుమతిగా అందజేశారు. ఈకార్యక్రమంలో ఆశ్రమం ఇన్‌ఛార్జ్ సుంకరి దేవేందర్, సిబ్బంది, రాజేష్ తల్లి సుకన్య తదితరులు పాల్గొన్నారు.

8

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

జనగామ

సోమవారం మార్చి 17, 2025 www.navatelangana.com

విద్యార్థిని, విద్యార్థులు ఇష్టపడి చదవాలి

● మండల విద్యాశాఖాధికారి నర్సయ్య

నవతెలంగాణ-పాలకుర్తి



విద్యార్థిని, విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరేందుకు ఇష్టపడి చదివి లక్ష్యాన్ని సాధించాలని మండల విద్యాశాఖ అధికారి పోతుగంటి నర్సయ్య సూచించారు. ఆదివారం మండల కేంద్రంలో గల సిద్ధార్థ విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ జక్కుల రవీందర్ తో కలిసి విద్యాశాఖ అధికారి నర్సయ్య మాట్లాడుతూ క్రమశిక్షణ, అంకితభావంతో విద్యార్థిని, విద్యార్థులు చదివినప్పుడే జీవితంలో స్థిరపడి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. 10 పరీక్షల్లో ప్రతిభను కనబరిచి అత్యుత్తమ ఫలితాలు సాధించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కలలను సార్థకం చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దామోదర్, సతీష్, విజయ్, మహేష్, బీవీఎస్, సుధాకర్, దేవేందర్, శ్రావణి, సంధ్య అనూష తదితరులు పాల్గొన్నారు.



మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి

● ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదిగి సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని తొర్రూరు జెలో కూరగాయలు అమ్ముకునే మహిళలతో కలిసి వ్యాపార పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి మాట్లాడుతూ మహిళలను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని తెలిపారు. మహిళల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృత నిశ్చయంతో పనిచేస్తుందన్నారు. కూరగాయల వ్యాపారం చేసుకుంటున్న మహిళలను ఆప్యాయంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పలకరించడంతో మహిళలందరూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. మహిళల ఆర్థిక స్థితిగతులు మెరుగుపడాలని సూచించారు. మహిళల జీవన స్థితిగతుల గురించి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి తొర్రూర్ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. మహిళలకు అండగా నిలవడం ఆనందంగా ఉందన్నారు.

కార్మికులకు అండగా కమ్యూనిస్టు

నవతెలంగాణ-లింగాల గణపురం

మండలంలోని కళ్లెం గ్రామంలో సీపీఐగ్రామ శాఖ తిప్పారపు దేవయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సీపీఐ పార్టీ మండలకార్యదర్శి రావుల సదానందం హాజరై మాట్లాడుతూ100 ఏండ్ల ఎర్ర జెండా కార్మిక జీవితాలకు అండ ఆనాడు భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి కూడా వందలాదిమంది భారత కమ్యూనిస్టు నాయకులు కార్యకర్తలు అమరులైనారన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బ్రిటిష్ వాళ్ళు వదిలి వెళ్ళిన తర్వాత మన తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని,. రజాకార్ల దేశముకుల దొరల పరిపాలన ఉండేదని, ఈ తెలంగాణ స్వాతంత్ర్యం రావడానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల ఫలితంగానే ఆపోరాటంలో చాకలి ఐలమ్మ, దొడ్డి కొమురయ్య, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలమ్మ, నల్లా నర్సింహులు అలాంటి పోరాట నాయకుల వలన తెలంగాణకు రజాకార్లలో దేశ్‌ముక్‌ల దొరల చెర నుంచి విముక్తి తెచ్చారన్నారు. తెలంగాణలో వందలాది భూములు పేద ప్రజలకు పంచారన్నారు. ఎవరికి ఎంత వందేళ్ళ భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్నో పోరాటాలు ఎన్నో సమరాలు, ఎన్నో త్యాగాలు, ఎన్నో ఆరాటాలు ఇప్పటికీ ఎప్పటికీ ప్రజల అండగా ఉంటుందన్నారు. ఈసమావేశానికి సీనియర్ నాయకులు సింగరబోయిన రాజు, నకిర్త రాములు ఎం.అబ్బయ్య, డి.నర్సిరెడ్డి, టి.పరుశరాములు, ఎన్.నరేష్, దండు యాదగిరి కె.నరసింహులు, టి.శ్రీను, సీహెచ్.యాదగిరి, ఎం.పరుశరాములు, టి.వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్బంధాలతో ప్రజాస్వామిక ఆకాంక్షలను అణచివేయలేరు

● ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ

నవతెలంగాణ-లింగాలఘనపురం



అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్వీర్యానికి సంకేతాలని, ముఖ్యమంత్రి రాకతో శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నిరసన దీక్షలు చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులను, కార్యకర్తలను ముందస్తుగా అరెస్టు చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని కూనీ చేయడమేనని, మా పిలుపులు లేకున్నా, దీక్షా శిబిరాలు నడవకుండా అరెస్టులు చేయడమేంటని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగళ్ల ఉపేందర్ మాదిగ ప్రశ్నించారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ జనగామ జిల్లాలో శాంతియుతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎస్సీ వర్గీకరణ అమలు కోసం నిరవధిక నిరసన దీక్షలు చేపడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలను ముందస్తు పిలుపులు లేకున్నా, దీక్షా శిబిరాలు నడవకుండా అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఖండిస్తున్నామన్నారు. ఎస్సీ వర్గీకరణ అమలుపై ఇచ్చిన మాటకు కట్టుబడకుండా న్యాయాన్ని తొక్కిపెట్టి ఎక్కువ కాలం పాలన కొనసాగించలేరని, ఎస్సీ వర్గీకరణను అమలు చేయకపోతే తన పతనాన్ని తానే కొనితెచ్చుకున్నట్టు అవుతుందని గుర్తు చేశారు. విడుదల చేసిన ఉద్యోగ పరీక్ష ఫలితాలకు కూడా వర్తించేలా సంపూర్ణమైన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని తీసుకొచ్చి తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేన రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల మహేష్ మాదిగ, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు గువ్వల రవి మాదిగలు ఉన్నారు.

అక్రమ అరెస్ట్‌లు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం..

● ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ...

నవతెలంగాణ-బచ్చన్నపేట

స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రానికి సీఎం రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా పోలీసులు అర్ధరాత్రి 3 గంటల ప్రాంతంలో అక్రమంగా అరెస్ట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు పైస రాజశేఖర్ మాదిగ మాట్లాడుతూ ఫార్మ్ హౌస్ పాలన పోయి పోలీసు నిర్బంధ పాలన వచ్చిందని, అక్రమఅరెస్ట్ లు చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోకుండా పాలన గాలికి వదిలేసిందని, పేద ప్రజల సంక్షేమాన్ని మరిచి పోరాటం చేసే నాయకులను నిర్బంధించడం హేయమైన చర్య అని అన్నారు. ఇప్పటికైనా ఎస్సీ వర్గీకరణ చేయకుండా ఉద్యోగ నియామకాలు చేయవద్దన్నారు. అరెస్ట్ అయిన వారిలో ఉన్న వారిలో వీఆర్ఎ జేఏసీ జిల్లా నాయకులు చెప్యాల మహేష్ మాదిగ, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి వడ్డెర, సీపీఐ(ఎం) నాయకులు ఎడబోయిన రవీందర్‌రెడ్డిలు ఉన్నారు.



సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

● ఎమ్మెల్యే యశస్వినీరెడ్డికి వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-పాలకుర్తి



తెలంగాణ సాంస్కృతిక సారధిలో గ్రామీణ ప్రాంత నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లాలని కళాకారులు ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఆదివారం మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాంస్కృతిక సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ కళాకారులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కళాకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు జవ్వాజి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రం కొరకు ఎన్నో వేదికలపై ప్రజలను చైతన్యం చేసేందుకు ధూమ్ ధామ్ కార్యక్రమాలతో పాటు కళా ప్రదర్శనలు నిర్వహించి, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పాట పాడిన నిజమైన ఉద్యమ కళాకారులను గత ప్రభుత్వం అన్యాయం చేసి విస్మరించిందని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి పీసీసీ అధ్యక్షులుగా ఉన్నప్పుడే ఉద్యమ కళాకారులను తెలంగాణ సారధిలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం జరుగుతున్న తెలంగాణ బడ్జెట్ సమావేశాలలో కళాకారుల గురించి అసెంబ్లీలో మాట్లాడవలసిందిగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డిని కోరామని తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి ఉద్యమ కళాకారుల సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళతానని, అసెంబ్లీలో తప్పక ప్రస్తావిస్తానని ప్రోత్సహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు మోతే రమేష్, నకిరేకంటి చిరంజీవి, మల్లెపాక లింగయ్య, దబ్బేట పుష్పలత, కలవేణి రాణి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ టీ మండల అధ్యక్షులుగా యాకయ్య ఎన్నిక



నవతెలంగాణ-పాలకుర్తిరూరల్

తిరుమలగిరిలో మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ, రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకటస్వామి మాదిగ ఆదేశాల మేరకు ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్‌ఛార్జ్ ఎడ్ల ఉపేందర్ మాదిగ ఆధ్వర్యంలో జనగామ జిల్లా పాలకుర్తి మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన చెరుపల్లి యాకయ్య మాదిగను పాలకుర్తి మండల అధ్యక్షులుగా ఎన్నిక చేశారు. ఈసందర్భంగా ఎన్నికైన యాకయ్య మాదిగ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈకీలకమైన జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర, జిల్లా ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ జాతి ప్రయోజనాల కొరకు ముందుకు సాగుతూ మండలంలోని ప్రతి గ్రామం నందు నూతన కమిటీలు నిర్మిస్తానని తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతుల విల్సన్ మాదిగ మాట్లాడుతూ గౌరవ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు ఎబీసీ గ్రూపులుగా విభజిస్తూ ఆమోదం తెలపడం జరిగిందని, ఏబీసీ వర్గీకరణ ఆమోదం తెలుపినందున ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డికి వర్గీకరణ అమలుకు ముందుండి నడిపించిన మాదిగల మంత్రివర్యులు దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలుపుతూ ఈవర్గీకరణను మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ స్వాగతిస్తుందిఅన్నారు. ఎబీసీ వర్గీకరణను చట్టబద్రత కల్పించిన తరువాతనే ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సమ్మయ్య మాదిగ, కాజీపేట మండల ఇన్‌ఛార్జ్, రామగిరి మనోజ్ తేజ మాదిగ, గాదారి నర్సి ఎల్లయ్య, చెరిపెల్లి సోమయ్య, గాదరి సాయికిరణ్ మాదిగ, గాదరి రాహుల్ మాదిగ, గాదారి సునీల్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

పేదింటి వివాహానికి పుస్తె మట్టెలు అందజేత

నవతెలంగాణ-బచ్చన్నపేట



బచ్చన్నపేట మండల కేంద్రంలోని ఇందిరానగర్‌లో కొన్నె ఎల్లమ్మ- కిష్టయ్యల కూతురు వివాహానికి వాస్విక్ ఫౌండేషన్ సభ్యులు పుస్తె మట్టెలు అంద జేశారు. వాస్విక్ ఫౌండేషన్ చైర్మన్ నిడిగొండ నరేష్‌కుమార్, వైస్ చైర్మన్ నూకల భాస్కర్‌రెడ్డిల ఆదేశాలతో మేస్త్రీ పని చేస్తూ ఆర్థికంగా వెనుకబడిన కొన్నే కిష్టయ్య ఆర్థిక పరిస్థితిని తెలుసుకొని తమ వంతుసాయంగా పుస్తె మట్టలను ఫౌండేషన్ సభ్యుడు ఆముదాల భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వడ్డెపల్లి మల్లారెడ్డి, గంధమల్ల నరేందర్, వినోద్, రవీందర్‌రెడ్డి, పిల్లి ఆంజనేయులు, జంపయ్య, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు. కిష్టయ్య కుటుంబ సభ్యులు తమ కూతురు వివాహానికి సహకారం అందించిన వాస్విక్ ఫౌండేషన్ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లారెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్ నందు బోయిని రాములు కుమారుని వివాహనికి హాజరై నూతన వధూవరులు బోయిని వెంకటేష్-ధరణిలను కాంటెస్టెడ్ జడ్పీటీసీ పోరెడ్డి మల్లారెడ్డి ఆదివారం ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో వేమల్ల లింగారెడ్డి, అంబాటి చొక్కా రెడ్డి, వేమల్ల సందీప్‌రెడ్డి, చల్ల భూపాల్ రెడ్డి, బంద్రు శ్రీకాంత్, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి పరామర్శ..

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని తీగారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పోగు శ్రీనివాస్ మాతృమూర్తి అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో ఆదివారం ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి గోపమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. శ్రీనివాస్ దంపతులను, సోదరులను పరామర్శించారు. గోపమ్మ మృతి ఆకుటుంబానికి తీరని లోటన్నారు. ఎమ్మెల్యే వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామిగౌడ్, కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవస్థాన మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తిలతోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని గోపమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు.

నేడు పీవీఆర్ టెక్నోస్కూల్‌లో సైన్స్‌పై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని వనపర్తి గ్రామంలో పీవీఆర్ టెన్నో స్కూల్‌లో అబ్దుల్ కలాం ఇన్స్టిట్యూట్ ఆఫ్ యూత్ ఎక్సలెంట్ ఇస్రో, డీఆర్‌డీఎల్, డీఆర్‌డీవో సంయుక్తంగా స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్ టెక్నాలజీ పై సోమవారం పీవీఆర్ పాఠశాలలో ఉదయం 9 గంటలకు ప్రదర్శన నిర్వహించుచున్నామని పీవీఆర్ కరస్పాండెంట్ పప్పు వెంకట రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రదర్శన ముఖ్య ఉద్దేశం గ్రామీణ విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కలిగించి ఫ్యూచర్ సైంటిస్టులుగా తయారు చేయడమేనని ఈసదవకాశాన్ని వినియోగించుకొని స్పేస్ అండ్ డిఫెన్స్ ప్రదర్శనలను వీక్షించగలరని కోరారు.

మృతుని కుటుంబానికి చేయూత

25 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందజేత

నవతెలంగాణ-లింగాలఘనపురం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని ఎడ్ల జనార్దన్ ఇటీవలే పరమపదించగా, వారి భార్య ఎడ్ల సుమతమ్మ ఈమధ్య ఆమె అనారోగ్యానికి గురవగా వారికి ప్యాట రవి సహకారంతో 25కేజీ బియ్యం, మూడు సరిపడా కిరాణా సామాగ్రిని ఆదివారం అందజేశారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కుంటి రాంచందర్, వీడీసీ కోశాధికాయి బోయిని రమేష్, నర్సయ్య, పగిడిపల్లి శ్రీను, పులకరం యాకయ్య, వంగ జనార్ధన్, గట్టగల్ల సంజీవ, ప్యాట పక్కిరయ్య, రాగల్ల అంజయ్య, బోయిని శివకృష్ణ, గట్టగల్ల అనిల్, కడవెరుగు ప్రవీణ్, బద్రె మల్లేష్, గంగాదేవి అనిల్, ఎడ్ల వసంత్, జుట్టు యాకన్న బోయిని రంజిత్, సంపత్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సలహాదారుడు వేంకు ఘన స్వాగతం

నవతెలంగాణ-నెల్లికుదురు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికినట్లు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎడెళ్ల యాదవ రెడ్డి, మాజీ జడ్పీటీసీ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ తెలిపారు. ఆదివారం నెల్లికుదురు క్రాస్ వద్ద పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలు అభివృద్ధి చెందాలంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపాలని అధిక నిధులతో ఈప్రాంతాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరీక్షలకు కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల, వివిధ గ్రామాల నాయకులు ప్రవీణ్, జగన్, మురళీ, ప్రవీణ్, జితేందర్‌లు పాల్గొన్నారు.

మాంసం విక్రయ కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-తొర్రూర్



తొర్రూరు పట్టణంలోని టీచర్స్ కాలనీలో పుడమి, నరసింహులపేట రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నాబార్డ్ వారి సహకారంతో స్వచ్ఛమైన మాంస విక్రయ కేంద్రం (మటన్ షాప్)ను ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ మహిళా రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల్లో భాగంగా నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ విక్రయ కేంద్రం రైతులకు ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుందని, ఆరోగ్యకరమైన మాంసం ప్రజలకు అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు. స్వచ్ఛమైన, పరిశుభ్రమైన విధానాల్లో మాంసం విక్రయించేందుకు ఈకేంద్రం ప్రాముఖ్యత సంతరించుకుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం ఎల్.చంద్రశేఖర్, రైతు సంఘాల ప్రతినిధులు, పార్టీ నాయకులు, పట్టణ నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కుంగ్‌పూలో గోల్డ్ మెడల్స్ సాధించిన బేతంచెర్ల విద్యార్థులు

నవతెలంగాణ-గూడూరు



కుంగుపూ కరాటే పోటీల్లో మచ్చర్ల గ్రామంలోని బేతంచెర్ల పాఠశాల విద్యార్థులు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగిన రెండు రాష్ట్రాల తేక్వాండో కుంగపూ పోటీల్లో గోల్డ్ మెడల్స్ సాధించారు. ఈచాంపియన్‌లో ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల బేతంచెర్ల(మచ్చర్ల) విద్యార్థులు కుంగ్ పూ కటా విభాగంలో 4 గోల్డ్ మెడల్స్, రెండు సిల్వర్ మెడల్స్ సాధించారు. ఈకార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్ తైక్వాండో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి మొగిలి, కుంగ్ పూ మాస్టర్ పెనుక ప్రభాకర్, విద్యార్థులకు తన సొంత ఖర్చులతో పీఐసీ ఎస్ఐసీ ఇప్పిస్తున్న ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మూయబోయిన వెంకన్న, కుంగ్‌పూ మాస్టర్ సంజీవలు పాల్గొన్నారు..

మహబూబాబాద్



నూతన వధువరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు. నెల్లికుదురు మండలంలోని జామ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని కిషన్ కుమార్తె కవితా-శ్రీధర్ వివాహానికి ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో నాయకులు భీముడు శ్రీనివాస్, కిషన్, రవి, శ్రీను రాజేందర్, మండల నాయకులు పాల్గొన్నారు.

ఎన్యూమరేటర్లకు సర్వే పారితోషికం అందించాలి

నవతెలంగాణ-తొర్రూర్:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేకు సంబంధించిన పారితోషకాన్ని వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరివి సుధాకర చారి కోరారు. ఆదివారం డివిజన్ కేంద్రంలో ఆయన మాట్లాడారు. సర్వే పూర్తయి సుమారు ఐదునెలలు గడుస్తున్నా నేటికీ పారితోషికం అందించకపోవడం సరికాదని తెలిపారు. చిరు ఉద్యోగులు పారితోషికం అందిస్తారనే ఆశతో సమగ్ర కుటుంబ సర్వేను విజయవంతంగా చేపట్టారని తెలిపారు. పారితోషికం నిధులు వెంటనే విడుదల చేయాలని ఎన్యూమరేటర్లు, డాటా ఆపరేటర్లు కోరుతున్నారని తెలిపారు. గత ఏడాది నవంబర్ 9 నుంచి 24వ తేదీ వరకు ప్రభుత్వం సర్వే నిర్వహించిందని, జిల్లా వ్యాప్తంగా 1,884 ఎన్యూమరేటర్లు, 186 మంది సూపర్‌వైజర్లు 2,45,953 కుటుంబాలను సర్వే చేశారని తెలిపారు. సర్వే నిర్వహించిన ఎన్యూమరేటర్లకు రూ.10వేలు, సూపర్‌వైజర్లకు రూ.12 వేలు, వెబ్‌సైట్‌లో కుటుంబ వివరాలు నమోదు చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఒక్కో ఫాం నమోదు చేసినందుకు సుమారు రూ.25 చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గత ఐదు నెలల నుంచి పారితోషికం కోసం సిబ్బంది ఎదురుచూస్తున్నారని, సదరు పారితోషికం రిలీజ్ చేయకపోతే మార్చి 31తో వెనక్కి వెళ్లే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఎన్యుమరేటర్లకు పారితోషికం వెంటనే చెల్లించాలని కోరారు.

అక్రమ అరెస్టులు హేయమైన చర్య

● బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్

నవతెలంగాణ-పెద్దవంగర:



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జనగాం జిల్లా పర్యటన నేపథ్యంలో బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం హేయమైన చర్య అని మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మెరబోయిన సుధాకర్ యాదవ్‌లు అన్నారు. రేవంత్‌రెడ్డి హామీలను నెరవేర్చకుండా జనగామ జిల్లా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి రావడాన్ని నిరసిస్తూ అడ్డుకోవడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేసి, పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈమేరకు వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో అక్రమ అరెస్టులు, అరాచకాలు మొదలయ్యాయని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వంపై రోజురోజుకు ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతుందన్నారు. ప్రభుత్వ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని ఇప్పటికైనా అక్రమ అరెస్టులకు ముగింపు పలకాలని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో కట్బోజు భాస్కర్, కోట కుమార్, జాటోతు శంకర్ తదితరులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రానికి చెందిన సలుకు సుజాత-కొమరవెల్లిల కుమారుడు సలుగు శ్రీనాథ్‌ను ఆశీర్వదించినట్లు జిల్లా కాంగ్రెస్ నాయకుడు కాసం రంజిత్ రెడ్డి తెలిపారు. ఆదివారం నూతన వస్త్రాలను అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్, ఫోటోగ్రాఫర్ యూనియన్ నాయకులు, కడారి వెంకటరమణ, వీరగాని ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ నేతల ముందస్తు అరెస్ట్

నవతెలంగాణ-తొర్రూర్

ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఆదివారం తొర్రూర్‌లో స్థానిక బీజేపీ నేతలను ముందస్తు అరెస్ట్ చేసి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. బీజేపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రచ్చ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పల్లె కుమార్, మాజీ మండల అధ్యక్షుడు బొచ్చు సురేష్ , బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ తదితరులు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

